## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనలు మరియు వారి ప్రత్యేక రక్షణకై దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰهُمَّ اَيِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ وَبَارِكْ لَنَا فِيْ عُمْرِهٖ وَاَمْرِهٖ

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ نَحْمَدُهٗ وَنُصَلِّيْ عَلٰى رَسُوْلِهِ الْكَرِيْمِ وَعَلٰى عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

وَلَقَدْ نَصَرَكُمُ اللّٰهُ بِبَدْرٍ وَّاَنْتُمْ اَذِلَّةٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

తెలుగు వార పత్రిక

The Weekly BADAR Qadian Telugu

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

సంపుటి 3

సంచిక 41

వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

11 అక్టోబర్ 2018, 01 సఫర్ 1440 హి.ఖ, 11 ఇఖా 1397, హి.శ,


## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

اِنْ تُبْدُوا الصَّدَقٰتِ فَنِعِمَّا هِيَ ۚ وَاِنْ تُخْفُوْهَا وَتُؤْتُوْهَا الْفُقَرَآءَ فَهُوَ خَيْرٌ لَّكُمْ ۚ وَيُكَفِّرُ عَنْكُمْ مِّنْ سَيِّاٰتِكُمْ ۚ وَاللّٰهُ بِمَا تَعْمَلُوْنَ خَبِيْرٌ ○

**“ మీరు బహిరంగముగా దానములు చేసినను మంచిదే, కాని వాటిని గుప్తముగా అవసరమున్న వారికి చేసినచో ఇది మీ కొరకు మంచిది. అతడు (అల్లాహ్) మీరు చేసిన అనేక పాపములను మీతో తొలగించును. మీరు చేయునందతయు అల్లాహ్ సదా ఎరుగును.” (బఖ్రహ్ : 272)**

సయ్యదినా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా ఇలా సూచించిరి: కిస్తియే నూహ్‌లో పేర్కొనబడిన మా ఉపదేశములను అహ్మదీయులందరు పఠించవలెను. ఒక విధముగా పూర్తి కిస్తియే నూహ్ రచననే పఠించుటకు ప్రయత్నించినచో ఉత్తమం.

**ఆరంభములో నేను మౌల్వీల సమూహాలతో వాదించాను. వారు ఈ నా వాగ్దానమును ఏ మాత్రం స్వీకరించుటకు సిద్ధముగా లేకుండిరి. పైగా వారు నన్ను అంత మొందించుటకు అన్ని విధాలుగా ప్రయత్నించిరి. ఆ సమయంలో ఆ అవివేకుల అలజడులను చూసిన తరువాత నాలో కల్గినటు వంటి బాధ, ఆవేధన, తపనను అల్లాహ్ తాలా ఒక పట్టిక క్రమంలో ఇక్కడ చూపడం జరిగింది.**

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

బరాహీనే అహ్మదియ్య ద్వారా బహిర్గతమైయినట్లుగా మరల రెండు సంవత్సరాల వరకు నేను మరియం లక్షణాలతో పోషించబడ్డాను. అలా చాటుగా నేను పోషించబడుతు వచ్చాను. ఇలా రెండు సంవత్సరాలు గడిచిన తరువాత బరాహీనే అహ్మదియ్య భాగం నాలుగు, పుట 496లో పేర్కొనట్లుగా మరియం వలే నాలో ఏసు ఆత్మకు బీజం వేయడం జరిగింది. జాతీయతముగా నన్ను గర్భినిగా పోల్చడం జరిగింది. అలా కొన్ని నెలల తరువాత అనగా పది నెలలకు మించకుండా బరాహీనే అహ్మదియ్య భాగం 4, పుట 556లో పేర్కొనట్లుగా దైవవాణి ద్వారా నన్ను మరియం నుండి ఏసుగా మార్చడం జరిగింది. ఈ విధముగా నేను మరియమ్మ కుమారుడైనా ఏసుగా పిలువబడ్డాను. అల్లాహ్ తాలా బరాహీనే అహ్మదియ్య కాలంలో ఈ గోప్యతను నాపై బహిర్గతం చేయలేదు. వాస్తవానికి ఇంత రహస్యముతో కూడిన దైవవాణి నాపై ఆ సమయంలో అవతరించబడింది. అంతేగాకుండా బరాహీనే అహ్మదియ్యాలో పొందుపర్చడం జరిగింది. అంతేగాని నాకు వాటి పదాల నిగూడతను గాని, దాని అమరికను గూర్చి గాని ఎలాంటి సమాచారంను అందించలేదు. అందుకోసమే నేను ముసల్మానుల సాంప్రదాయ సిద్ధాంతమును బరాహీనే అహ్మదియ్యాలో పొందుపర్చాను. ఫలితముగా అది నా అమాయకత్వమునకు, కల్పిత రహితమునకు సాక్ష్యముగా నిలుచును. నేను అలా దైవవాణి కాదని వ్రాయడం కేవలం సాంప్రదాయకమే గాని వ్యతిరేకులను తప్పుదోవ పట్టించుటకు కాదు. ఎందుకనగా అల్లాహ్ తాలా నాకు వివరించి చెప్పనంత వరకు ఎలాంటి గోప్యవిషయాలను నేను ఎరుగననునదే నా వాగ్దానం. కావున సమయం ఆసన్నం కానంత వరకు బరాహీనే అహ్మదియ్యాలో పేర్కొన్నటు వంటి రహస్యాలు తెలియకపోవడమే దైవ విజ్ఞత అనబడును. సమయం ఆసన్నమైనప్పుడే వాటిని నాకు విడమర్చి తెలుపడం జరిగింది. అప్పుడు నేను మసీహ్ మౌవూద్‌గా ప్రకటన చేయడంలో ఎలాంటి నూతనత్వం లేదనే విషయాన్ని గ్రహించాను. ఇది బరాహీనే అహ్మదియ్యాలో పదే పదే ఎంతో విపులముగా పేర్కొనటు వంటి వాగ్దానము. ఇచట నేను మరొక దైవవాణిని గూర్చి కూడ ప్రస్తావించెదను. ఆ దైవవాణిని నేను నా ఏదేని సంచికలో గాని ప్రకటణలో గాని ప్రచురించినట్లు నాకు సరిగా గుర్తుకు లేదు. కాని అసంఖ్యాక ప్రజానికికి వినిపించినట్లు నాకు బాగా గుర్తున్నది. పైగా నాకు గుర్తున్నటువంటి దైవవాణుల సంఖ్యలో ఇది కూడ గలదు. అల్లాహ్ తాలా మొదటిసారిగా నన్ను మరియం అని సంబోధించిన కాలంనాటిది ఆ దైవవాణి. ఆ తరువాత ఆత్మను పూరించాను అనే దైవవాణిని అవతరింపజేసెను. ఆ తరువాత మరల ఈ దైవవాణి అవతరించినది. ఫ అజాఅహ్ అల్ మఖాజు ఇలా జిజ్ ఇన్నఖ్‌లతి ఖాలత్ యా లైతని మిత్తు ఖబల హాజా వ కుంతు నస్‌యన్ మన్‌సియ్యా అనగా ఇందులో ప్రసవ వేధన ఖర్జూరపు చెట్టుతో నన్ను మరియంతో పోల్చిచూపడమైనది. అనగా సామాన్య ప్రజలు, మూర్ఖులు మరియు అవగాహన లేని ఉలమాలతో నేను తలపడవలసి వచ్చింది. వారి వద్ద విశ్వాసపు ఫలము లేదు. వారు మార్గభ్రష్టత్వం అని, అవమానించి, దూషించి ఒక తూఫాన్‌ను సృష్టించారు. అప్పుడు మరియం బహుశా ఈ రోజులు చూడక ముందే నేను మరణించినచో ఎంత బాగుండును, నా పేరు, ఆనవాళ్ళు ఉండేవి కావని తలిచెను. ఇది అలజడుల వైపు ఒక సంజ్ఞ. ఆరంభములో నేను మౌల్వీల సమూహాలతో వాదించాను. వారు ఈ నా వాగ్దానమును ఏ మాత్రం స్వీకరించుటకు సిద్ధముగా లేకుండిరి. పైగా వారు నన్ను అంత మొందించుటకు అన్ని విధాలుగా ప్రయత్నించిరి. ఆ సమయంలో ఆ అవివేకుల అలజడులను చూసిన తరువాత నాలో కల్గినటు వంటి బాధ, ఆవేధన, తపనను అల్లాహ్ తాలా ఒక పట్టిక క్రమంలో ఇక్కడ చూపడం జరిగింది. ఈ విషయాన్ని తెల్పు మరి కొన్ని దైవవాణులు కూడ గలవు. వాటిలో నుండి నమూన కొరకు ఇది. లఖద్ జిఇత షైఅన్‌ఫరియ్యాన్- మా కాన అబూక ఇమ్రఅ సౌఇన్ వమా కానత్ ఉమ్ముక బఘియ్యాన్. మరల ఈ దైవవాణితో పాటు మరొక దైవవాణి బరాహీనే అహ్మదియ్య పుట 521లో గలదు. అదేమనగా అలైసల్లాహు బికాఫిన్ అబ్దవు. వలినజ్‌అలవు ఆయతన్ లిన్నాసి వ రహ్మతన్ మిన్నా వకాన అమ్రన్ మఖ్‌జియ్యా- ఖౌలల్ హఖ్ఖు అల్లజి ఫిహీ తమ్‌తరూన్ బరాహీనే అహ్మదియ్య పుట 516లో చూడండి.

**(కిస్తియే నూహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 49-50)**

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

**సంపాదకీయం:-** (ఉపన్యాసం జల్సా సాలాన ఖాదియాన్ 2014)

# హజ్రత్ ఉమ్ముల్ మోమినీన్ సయ్యదహ్ నుస్రత్ జహాం బేగం గారి జీవిత చరిత్ర

హజ్రత్ ఉమ్ముల్ మోమినీన్ సయ్యదహ్ నుస్రత్ జహాం బేగం గారు అత్త, ఆడపడుచులను గౌరవించవలెను. చాలా స్త్రీలలో ఈ లోపముండును. అత్త, ఆడపడుచుల చిన్న చిన్న విషయమును తమ భర్తల ముందు చెప్పడమే కాకా తాము స్వయముగా కొన్ని శిసయములు కలుపుదురు. దీని ఫలితముగా ఇంట్లో వివాదము, అశాంతి ఏర్పడును. జాగ్రత్త సుమా! నీవు ఇటువంటి నీచమైన, అసమంజస విషయముల నుండి దూరముండుము. ఎక్కడ జరిగిన విషయమును అక్కడే వదిలి వేయుము. లేనిచో మిమ్ములను ప్రతి వ్యక్తి ద్వేషించును. భర్త సేవలో కూడ లోపము రానివ్వకూడదు. అతని విధేయత, సేవలో ఏ మాత్రము తగ్గుదల వచ్చినా ఇహ, పరలోకములో ఆశ్రయము లభించదని గమనించుము. అతడు మీ పరోక్ష దేవుడు. అతని ఆజ్ఞను పాటించుట నీ అనివార్య కర్తవ్యము. అల్లాహ్‌ను అసలే మరచిపోకూడదు. ఆపదలో అల్లాహ్‌ను మరచిపోకూడదు. అందరి దాత అయిన అల్లాహ్‌తో దుఆ చేయవలెను. తమ అవసరాలను అల్లాహ్ ముందు ప్రవేశపెట్టవలెను.

మన కరుణామయు తల్లి చెప్పిన మాటలను మనము దైవకృపానుసారము ఆచరించువారమగుగాక! ఆమీన్.

శ్రోతలారా! శుభవార్త ద్వారా కలిగిన తమ సంతాన శిక్షణలో హజ్రత్ అమ్మాజాన్ (రజి) కీలక పాత్ర పోషించిరి.

హజ్రత్ కలీఫతుల్ మసీహుర్రాబె రహ్మహుల్లాహ్ ఇట్లనిరి. భార్యాభర్తలిరువురు ఏకాభిప్రాయముతో నుండుట శిక్షణకు ఒక పెద్ద సిద్ధాంతము. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం స్వభావములో హజ్రత్ అమ్మాజాన్ (రజి) పూర్తిగా లీనమైపోయిరి. వారి ఇష్టానుసారమే శిక్షణనిచ్చేవారు. వారి సంతానము మొత్తము ధర్మము కొరకు అంకితమయ్యెను.

ఇస్లాం, అహ్మదియ్యత్ కొరకు హజ్రత్ అమ్మాజాన్ (రజి) తమ సంతానమును త్యాగము చేయుటకు సిద్ధముగా నుండిరి. వారీ పద్ధతిలో తమ సంతానమును ఉత్తమముగా తీర్చిదిద్దిరి. హజ్రత్ అమ్మాజాన్ (రజి) బాలలకు నేర్పే మొదటి విషయము అసత్యముతో ద్వేషము. బాల్యము నుండే ఈ విషయములో వారు పదే పదే ఆదేశించేవారు. ఏ తప్పు జరిగినా, ఎటువంటి శిక్ష లభించినా అబద్ధమాడి తప్పించుకొనుటకు ప్రయత్నించకూడదు. పవిత్ర ఖుర్‌ఆన్ అబద్ధమును అన్యారాధనగా నిర్ణయించెను. అబద్ధమాడి ఏదేని విషయము నుండి తప్పించుకొను వాడు అన్యారాధనకు పాల్పడును. అబద్ధము నుండి ద్వేషము గురించి వారు అధికముగా పట్టుబట్టేవారు.

హజ్రత్ అమ్మాజాన్ (రజి) మరో విషయమును పాటించేవారు. అనగా పిల్లలను విశ్వసించుట. తల్లిదండ్రులు వారిని నమ్ముతారని పిల్లలకు నమ్మకం కలుగవలెను. దీని ఫలితముగా పిల్లలలో నమ్మకము పెరుగును. ఆత్మ గౌరవము కలుగును. ఆత్మ విశ్వాసము పుట్టును. తల్లిదండ్రులు, ఇతరులు మమ్ములను విశ్వసించినప్పుడు ప్రపంచమెందుకు విశ్వసించదని పిల్లలు భావింతురు.

బాల్యము నుండే చెప్పిన మాటను వినే అలవాటు పిల్లలో కలిగించేవారు. చిన్న చిన్న అల్లరి పనులు చేసినా తల్లిదండ్రుల మాటలను వినమని వారనే వారు. పిల్లలలో ఈ అలవాటు వేసినచో సమస్యలన్ని పరిష్కారమగును. బాల్యములో ఈ అలవాటు గట్టిగా పడినచో జీవితాంతం వెంట యుండును.

వారి (రజి) శిక్షణలో అన్నిటి కంటే ముఖ్యమైనది వారు దుఆపై చాలా శ్రద్ధ వహించుట. ఎల్లప్పుడు దుఆ చేసేవారు. వారి సంతానము ఆధ్యాత్మికతలో సాధించిన ప్రగతి వారి దుఆల ఫలితమే.

వారి (రజి) శిక్షణ పద్ధతి ఎట్లుండెను ? దీనికి ఉత్తమమైన సమాధానము వారి సంతానములోనే ఒకరిది కావచ్చును. కనుక హజ్రత్ నవాబ్ ముబారక బేగం (రజి) గారి ఒక వ్యాసములోని కొంత భాగము సమర్పించుచున్నాను. వారిట్లనిరి.

"వారి శిక్షణలో అతి పెద్ద సిద్ధాంతము బాలునిపై సదా, అధిక నమ్మకమును వ్యక్తపరచి అతనికి తల్లిదండ్రులు లజ్జ, అభిమానమును కలిగించుట. అసత్యము నుండి ద్వేషము, ప్రకోపము, అవసరము లేనిదిగా చేయుట వారి ప్రథమ పాఠము. చెప్పినది వినే అలవాటు బాలునిలో కలిగించవలెనని మాతో చెప్పేవారు. బాల్యపు అల్లరి వచ్చినా ఏ ఇబ్బంది వుండదు. ఎల్లప్పుడు నా పిల్లలు అబద్ధమాడరని హజ్రత్ అమ్మాజాన్ (రజి) అనేవారు. ఈ నమ్మకమే మమ్ములను అబద్ధము నుండి రక్షించడమే కాక అబద్ధముతో ద్వేషము కలిగించేది.....ముందుగా బాలుని శిక్షణపై పూర్తి శ్రద్ధ వహించుట బాలుని శిక్షణ గురించి మరో సిద్ధాంతమని వారు చెప్పేవారు. పెద్ద బాలుని శిక్షణపై అధిక శ్రద్ధ వహించవలెను. అతడు సన్మార్గముపై నడిచినచో అనంతరం ఎక్కువ కష్టపడాల్సిన అవసరముండదు. చిన్నవారు స్వయముగా పెద్దవాని అడుగుజాడలపై నడుచుకొనును". (సవానిహ్ ఫజ్లె ఉమర్ రజి)

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబె రహ్మహుల్లాహ్ బాలల ఉత్తమ శిక్షణ గుర్చి హజ్రత్ అమ్మాజాన్ (రజి) ఉదాహరణను ఇట్లు తెలిపిరి.

"బాలల శిక్షణ కొరకు హజ్రత్ అమ్మాజాన్ (రజి) ఉత్తమమైన సిద్ధాంతములను అవలంభించిరి. తర్వాత తమ సంతానములో కొనసాగించిరి. మీరు కూడ మీ సంతానమును దుష్ప్రభావముల నుండి రక్షించాలని కోరినచో హజ్రత్ అమ్మాజాన్ (రజి) పవిత్ర ఉదాహరణలను అనుసరించుము. ఈ ఔషధము వృధా కాదు. అనుసరించిన ప్రతి ఒక్కడు సఫలమైనాడు".

(వార్షిక సభ అజ్నుఇమాఇల్లాహ్ ఇండోనేషియా 2002)

హజ్రత్ అమ్మాజాన్ (రజి) హజ్రత్ మిర్జా నాసిర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ రహ్మహుల్లాహ్‌ను రాబోవు తరాలకు ఒక ఉదాహరణగా నిలుపుటకు దుఆల ద్వారా గొప్ప శిక్షణ చేసిరి. ఈ విషయమును హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ రహ్మహుల్లాహ్ ఖిలాఫత్ తర్వాత మొదటి ఉపన్యాసములో ఇట్లనిరి.

"నాకు లభించినటువంటి తల్లి అనగా హజ్రత్ అమ్మాజాన్ (రజి) నాకు శిక్షణనిచ్చిరి. పవిత్ర సతీమణుల తర్వాత అటువంటి తల్లి ఎవరికి లభించలేదు. ప్రపంచములోని ఏ మానసిక నిపుణుడు చేయలేని విధముగా వారు శిక్షణనిచ్చేవారు". మనము కూడ దైవకృపానుసారము హజ్రత్

(9వ పేజిలో చదువుము.)

**124వ వార్షిక బహిరంగ సభ, ఖాదియాన్**

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ 124వ జల్సా సాలాన ఖాదియాన్ కొరకు **28, 29, 30, డిసెంబర్ 2018 ( శుక్ర, శని, ఆది** వారాలు) తేదీలను నిర్ధారించిరి, కావునా జమాఅత్ సోదరులు నేటి నుండే ప్రార్థనలు చేయుచు ఈ శుభకరమైన జల్సాలలో పాల్గొనుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా మనందరికి ఈ ధార్మిక సమావేశము నుండి లాభము ఘడించుటకు భాగ్యము కల్గించు గాకా! ఈ జల్సా అన్ని విధాల సాఫల్యము పొందుటకు, సజ్జనులు మార్గదర్శనము పొందుటకు ప్రార్థనలు చేయగలరు. జజాకుముల్లాహ్.

( నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్, ఖాదియాన్)

# జుమా ప్రసంగము

అల్లాహ్ తాలా కృపానుసారము నేటి నుండి అహ్మదియ్యా జమాఅత్ బెల్జియం వార్షిక సభ ప్రారంభమగుచున్నది. చాలా కాలము తరువాత నేను మీ వార్షిక సభలో పాల్గొనుచున్నాను. ఈ మధ్య కాలములో జమాఅత్ పెరిగినది. ప్రపంచములోని ఇతర జమాఅత్‌లు అభివృద్ధి చెందినట్లే ఇక్కడి జమాఅత్ కూడ అల్లాహ్ తాలా అనుగ్రహము వలన అభివృద్ధి చెందినది. పాకిస్తాన్ నుండి ఇక్కడి వలస వచ్చిన వారిలో అనేకులు నూతనులే. ఈ కోణంలోనే గాకుండా ఇతర కోణాలలో కూడ ఇక్కడి జమాఅత్ అభివృద్ధి చెందినది.

ఇక్కడికి వచ్చిన వారిలో అనేకులు ధార్మికము వలన వచ్చినవారే. తమ తమ దేశాలలో తమ తమ ధర్మాన్ని తమ ఇష్టానుసారంగా ఆచరించుకునే స్వాతంత్ర్యము లేనందునే ఇక్కడికి రావడం జరిగిందనే విషయాన్ని ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి. ఇక్కడికి ధర్మము పేరున రావడం జరిగింది, అల్లాహ్ పేరున రావడం జరిగింది. అలాంటప్పుడు అల్లాహ్ ఆదేశాలను పాటించనిచో అల్లాహ్ ఆగ్రహనముకు కారకులవుతారనే విషయాన్ని తప్పకుండా గుర్తుంచుకోవాలి.

పరలోకములో పుణ్యములకు కారణమయ్యే ప్రపంచమును సంపాదించుటకు మనలోని ప్రతి ఒక్కరు కృషి చేయవలెను. అంతేగాని ఇక్కడి రంగు రంగుల ప్రపంచమును చూసి మనము మన జీవిత లక్ష్యమును మరచిపోకూడదు. ఆపై ప్రళయ కాలంలో మంచి పుణ్యములను తీసుకొనుటకు బదులు అల్లాహ్ తాలా కోపమునకు కారకులము కాకూడదు. అంతేగాకా ప్రాపంచిక రంగులు, రుచులు మానవున్ని అధిక మనోవేధనకు గురిచేస్తుంటాయి. ప్రపంచములో తనకు చాలా ప్రశాంతత లభిస్తుందని మానవుడు భావించును, కాని వాస్తవానికి అది ప్రశాంతత కాదు, ఒక రకమైన ఆందోళన.

అల్లాహ్ తాలా మీతో ఏమి కోరుకుంటున్నాడు. మీరు సంపూర్ణ ముస్మలానులు కావలెను. ముసల్మాను అనే పదం సర్వంను వీడడం అని ఉపోద్ఘతమునిస్తుంది. అనగా పూర్తిగా దేవుని వైపే మ్రొగ్గు చూపడం. అంతేగాని ప్రయోజనం లేనప్పుడు దేవుని వైపు మ్రొగ్గుచూపి, ప్రాపంచిక ప్రయోజనం ఉన్నప్పుడు ప్రపంచం వైపు మ్రొగ్గు చూపడం, దేవున్ని మర్చిపోవడం కాదు. అల్లాహ్ తాలా ముసల్మానులను ముసల్మానులుగా పుట్టించి అనంత కరుణానుగ్రహములను కురిపించెను.అందుకు నిబంధన వారు దానిని గ్రహించాలి, అర్థం చేసుకోవాలి.

నేటి ముస్లిములు అవమాన, క్షీణత స్థితికి చేరుకొనుటకు గల కారణమేమనగా మహా గొప్ప ఉపన్యాసకుల ప్రసంగములను వింటారు కాని ఆచరించరు. ఆచరణ దాదాపు శూన్యమే కాదు అసలు లేనే లేదు. ఆచరించని జాతి ఎన్నటికి అభివృద్ధి చెందదు. మాటలు తప్ప ఆచరణ లేదని నేటి ముస్లిముల స్థాయి స్పష్టముగా నిరూపించుచున్నది. ఆచరణ యున్నచో నేడీ స్థితి ఏర్పడేది కాదు. ముస్లిములలో ఏర్పడిన బలహీనతలను దూరం చేసుకోవాలనే ఉద్దేశముతో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించినాము. లేనిచో ఎలాంటి ప్రయోజనము లేదు.

ఎం.టి.ఏ వినాలని కూడ నేను సూచించుచున్నాను. పాకిస్తాన్‌లో సభలపై నిషేదం గలదు. అక్కడి ప్రజలు ఈ కోణములో నిస్సహాయులుగా యున్నారు. కనుక ఎం.టి.ఏ ద్వారా కనీసం క్రమం తప్పకుండా ఖుత్బాలను వినండి. వాటిని ఆచరించుటకు ప్రయత్నించడి. సభా కార్యక్రమాలను ఎం.టి.ఏ ద్వారా తిలికించి, విని, వాటితో లబ్ది పొందుటకు ప్రయత్నించడి.

అల్లాహ్ తాలా అన్ని విధాలా సభను జయప్రదం చేయుగాకా!. ఈ సభ జరుగుచున్న రోజులలో దుఆలు కూడ చేయండి. నమాజ్‌ల వైపు కూడ దృష్టిని సారించండి. అల్లాహ్ తాలా తామందిరిని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం దుఆలకు వారసులుగా చేయుగాకా!.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 14 సెప్టెంబర్ 2018 ( 14 తబూఖ్ 1397 హి.షు) తేదీన బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ
أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ۔ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ۔
إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ۔
صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ۔

అల్లాహ్ తాలా కృపానుసారము నేటి నుండి అహ్మదియ్యా జమాఅత్ బెల్జియం వార్షిక సభ ప్రారంభమగుచున్నది. చాలా కాలము తరువాత నేను మీ వార్షిక సభలో పాల్గొనుచున్నాను. ఈ మధ్య కాలములో జమాఅత్ పెరిగినది. ప్రపంచములోని ఇతర జమాఅత్‌లు అభివృద్ధి చెందినట్లే ఇక్కడి జమాఅత్ కూడ అల్లాహ్ తాలా అనుగ్రహము వలన అభివృద్ధి చెందినది. పాకిస్తాన్ నుండి ఇక్కడి వలస వచ్చిన వారిలో అనేకులు నూతనులే. ఈ కోణంలోనే గాకుండా ఇతర కోణాలలో కూడ ఇక్కడి జమాఅత్ అభివృద్ధి చెందినది. ఉదా॥ ప్రచార కేంద్రముల సంఖ్య పెరిగినది. మస్జిద్‌లు మరియు నమాజ్ కేంద్రములు అధికమైనవి. బ్రెసిల్స్ మస్జిద్ ఇంకా నిర్మాణములో యున్నను దాదాపు ముగింపు దశకు చేరినది. చాలా అందమైన మస్జిద్ నిర్మాణమగుచున్నది. రెండు రోజుల క్రితం అల్కన్‌లో నేనొక మస్జిద్‌ను ప్రారంభించినాను. సువిశాలమైన స్థలముతో పాటు ఒక భవనమును అల్లాహ్ తాలా జమాఅత్‌నకు అందించెను. బాహ్య రూపంలో ఇక్కడి జమాఅత్‌నకు చాలా శుభములు లభించినవి. కాని అల్లాహ్ ఈ శుభములు, జమాఅత్ సభ్యులు అల్లాహ్ తాలా ఆదేశములను అర్థము చేసుకొనుటకు, నమ్ముటకు, ఆచరించుటలో గతము కంటే ముందడుగు వేయుటకు ఆచరణాత్మకమునకు కారణము కావలెను. పుణ్యము, నిష్టాపరత, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అవతరణ ఉద్దేశమును పూర్తి చేయుటలో ప్రగతి చెందుట, ముందడుగు వేయుటలో మన ప్రతి దినము, ప్రతి అడుగు గతము కంటే ముందుండవలెను. మనము మన పావములను వీడి, పుణ్యములో నూతన లక్ష్యాలను చేధించుచుండవలెను. ఈ విషయము జమాఅత్ సభ్యులలో కనిపించినప్పుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అవతరణ ఉద్దేశమును మనము పొందినామని లేదా పొందుటకు ప్రయత్నిస్తున్నామని లేదా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్ హక్కును చెల్లించుటకు ప్రయత్నిస్తున్నామని మనము అనవచ్చును.

కావున ఈ విషయాన్ని అర్థం చేసుకొంటూ తమను తాము ఎల్లప్పుడు తప్పకుండా ఆత్మపరిశీలన చేసుకుంటూ ఉండాలి. ప్రత్యేకించి ఈ అభివృద్ధి చెందిన మరియు స్వాతంత్ర్యము పేరున ధార్మిక నిబంధనలు గల మరియు అల్లాహ్ ఆదేశాల పట్ల నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించే ఈ దేశాలలో, ధార్మిక సిద్ధాంతాలను పాటించాలని, అల్లాహ్ తాలా ఆదేశాలను ఆచరించాలనే ఆలోచనలు లేని ఈ దేశాలలో తగు జాగ్రతలు తీసుకోవాలి. ఇలాంటి వాటి నుండి ఈ దేశం పూర్తిగా స్వతంత్రము గలది. ఇలాంటి దేశాలలో ప్రత్యేకమైన దృష్టి, శ్రద్ధ తప్పక చూపవలసి ఉండును. లేనిచో

మీరిక్కడికి మతము పేరున, అల్లాహ్ నామమున వచ్చి అల్లాహ్ ఆదేశములను ఆచరించకుండా, ప్రాపంచికముపై పడినచో అల్లాహ్ అసంతృప్తికి కారకులు కావచ్చును. ఇక్కడికి వచ్చిన వారిలో అనేకులు ధార్మికము వలన వచ్చినవారే. తమ తమ దేశాలలో తమ తమ ధర్మాన్ని తమ ఇష్టానుసారంగా ఆచరించుకునే స్వాతంత్రము లేనందునే ఇక్కడికి రావడం జరిగిందనే విషయాన్ని ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి. ఇక్కడికి ధర్మము పేరున రావడం జరిగింది, అల్లాహ్ పేరున రావడం జరిగింది. అలాంటప్పుడు అల్లాహ్ ఆదేశాలను పాటించనిచో అల్లాహ్ ఆగ్రహనముకు కారకులవుతారనే విషయాన్ని తప్పకుండా గుర్తుంచుకోవాలి. మానవుడు బలహీనుడు, ఆ బలహీనతల వలన ప్రపంచము వైపు మొగ్గు చూపడం జరుగుతుంది. పరిమిత స్థాయిలో ప్రపంచము వైపు దృష్టి పెట్టుట, ధనము సంపాదించుట పాపము కాదు. కాని ధన సంపాధన విషయంలో ప్రాపంచికుల వలే ప్రపంచములో నిమగ్నమైపోవుటను అల్లాహ్ తాలా నిషేదించినాడు.

ఈ విషయమును తెల్పుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి. అల్లాహ్ తాలా ప్రపంచము పనులకు ధర్మ బద్ధత కల్పించెను. ప్రాపంచిక పనులు, కార్యక్రమాలు, వ్యవహారములకు ధర్మబద్ధత కల్పించెను. వీటి ఆచరణలో ఎలాంటి పాపము లేదు. ఒకవేళ వీటిని ధర్మబద్ధం చేయనిచో వీటి ద్వారా కూడ ఆపదుల సంభవించును. ఆ ఆపదల వలన మానవుడు దొంగ, జూదగాడు, మోసగాడు, దోపిడి దారునిగా మారుతాడు. అనేక చెడు దారులను ఎంచుకుంటాడు. మరల ఇట్లనిరి. కాని ప్రతి విషయానికి ఒక హద్దు ఉంటుంది. ధార్మిక విషయములో మీకు సహాయపడే విధముగా ప్రాపంచిక పనులను అవలంభించ వచ్చును. కాని అసలు ఉద్దేశము ధర్మమై ఉండవలెను. మరల ఇట్లనిరి. మేము ప్రాపంచిక కర్యకలాపాల నుండి మిమ్ములను నివారించడం లేదు. ప్రాపంచిక బాధ్యతలు నెరవేర్చడం తప్పిదం కాదు. కాని ముఖ్య ఉద్దేశం మాత్రం కేవలం ధార్మికతయై ఉండాలి. కావున ఒక ధార్మికుడికి, ఒక వ్యక్తికి, తమను తాము ధర్మకర్తలుగా తెల్పుకొనువారికి ప్రాథమిక సిద్ధాంతమేమనగా, వారు ప్రపంచమును సాధించుకోవచ్చును. రోజువారి జీవన విధానానికి సరితూగు విధముగా సామానులను సేకరించవచ్చును. తమ భార్య పిల్లల హక్కులను, కుటుంబ బాధ్యతలను నెరవెర్చడం కూడ ఒక ప్రాథమిక బాధ్యతయే. ఇందుకోసం ప్రాపంచిక వ్యాపారము చేయుట, కూలి పనులు చేయుట, ఉద్యోగం చేయుట కూడ తప్పని సరి. కాని ఈ పనులు, వ్యాపారములు, ఉద్యోగములు మిమ్ములను ధనము సంపాదించుకొనుటలో ఎంతగా లీనము కాకూడదనగా, మీరు ఆ పనిలో పడిపోయి పూర్తిగా ధార్మికతనే మరిచిపోకూడదు. ఆలోచనలన్ని కేవలం ధనము సంపాధించుటకే పరిమితం కాకూడదు. ధనము సంపాదించినను అల్లాహ్ తాలా ఆదేశము మేరకు భార్య, పిల్లల హక్కులను చెల్లించడం కోసం, అల్లాహ్ ప్రాణుల హక్కులను చెల్లించడం కోసం, అల్లాహ్ ధర్మమునకు సేవలందించడం కోసం మాత్రమే కావలెను. ఈ ఉద్దేశమున్నచో ప్రపంచము కూడ లభించును. ధర్మము కూడ లభించును. మరల ఇట్లనిరి. అంతేగాని రాత్రింభవళ్ళు ప్రాపంచిక కార్యకలాపాలలో నిమగ్నమై, ఆ ఆలోచనలతోనే సతమతమై అల్లాహ్ స్థానమును కూడ ఆ ఆలోచనలతోనే నింపకూడదు. అల్లాహ్ హక్కును నెరవేర్చుటకు బదులు ప్రపంచ కార్యములోనే మునిగిపోకూడదు. ఒకవేళ అలా చేసినచో వారు కోల్పోవువారిలో చేరుదురు. వారి మాటలు కేవలం ప్రకటణల వలరకే పరిమితమై ఉండును.

(మల్ఫూజాత్ సంపుటి 2, పుట 73 ఎడిషన్ 1985)

కావున ప్రపంచ ఆలోచనలో మునిగిపోయినచో ధార్మికతను కోల్పోవుదురు. ధార్మికతను కోల్పోయినచో ధార్మికుడను, బైఅత్ వాగ్దానము, అల్లాహ్‌ను విశ్వసించు అంశం అన్ని కేవలం ప్రకటణలే అనబడును. ఇంతకు మించి వాటికి ఎలాంటి ప్రాముఖ్య ఉండదు, ఎలాంటి ప్రాధాన్యత లభించదు. చెప్పుకోవడానికి మనము అహ్మదీయులమే కాని ఒకవేళ మనము ప్రాపంచికతలో మునిగిపోయినచో, ప్రాపంచికత వైపు మొగ్గు చూపినచో మన ఆచరణలు కూడ ఇతర ప్రాపంచికుల ఆచరణలను పోలి యుండును.

ప్రపంచమును పొందుటకు అసలు ఉద్దేశము ధర్మము కావలెనని తెల్పుచూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. ఇస్లాం సన్యాసత్వమును నిషేదించినది. ఇది పిరికి వారి పని, ప్రపంచము నుండి పారిపోవడం పిరికి వారి పని. విశ్వాసుని సంబంధములు ప్రపంచముతో ఎంత అధికముగా ఉండునో అవి అంత గొప్ప స్థాయికి చేర్చుటకు కారణమగును. ఎందుకనగా అతని లక్ష్యము ధర్మమే అగును. ప్రపంచము అతని ధర్మము, అతని వైభవము ధర్మమునకు లోబడి యుండును. అనగా ఒక విశ్వాసికి లభించిన ప్రపంచము, ప్రాపంచిక గౌరవ మర్యాదలు, ధనము అన్నియు ప్రాపంచిక పరంగా చెప్పుకోవడం కోసం కాకుండా ఇవన్నియు ధార్మికముగా అభివృద్ధి చెందుటకు సహాయకులుగా నిలుచును. అతని గౌరవ మర్యాదలు ధార్మికత ప్రయోజనానికి చేయుతనిచ్చును. అతని ధనము కూడ ధార్మిక సేవకు మాత్రమే ఉపయోగించబడుతుంది. మొత్తానికి వారు తెల్పిన దానికి భావమేమనగా ధనము ఒక వాహనము లాంటిది. దానిపై మానవుడు కూర్చొని ధర్మపు గొప్ప లక్ష్యములను అధిరోహించును. మానవుడు తన ప్రయాణం కొరకు శ్రేష్టమైన సామాగ్రిని తన వెంట తీసుకున్నచో, మంచి వాహనాన్ని ప్రయాణం కోసం ఎంచుకున్నచో అతడు సురక్షితముగా, క్షేమముగా తన గమ్యస్థానానికి చేరుకోగలడు. ఈ విధముగా ప్రపంచమును సేకరించి ప్రయోజనం పొందుచూ దానిని ధర్మమునకు సేవకునిగా తీర్చిదిద్దుకోవచ్చును. అంతేగాని స్వయముగా ప్రపంచంనకు బానిసగా మారి ధర్మమును విడిచిపెట్టకూడదు. అల్లాహ్ తాలా ఇట్లు బోధించెను. **రబ్బనా ఆతినా ఫిద్దునియా హసనతన్ వఫిల్ ఆఖిరతి హసనతన్.** ఇందులో కూడ ప్రపంచానికే మొదట ప్రాధాన్యతనివ్వబడెను. కాని పరలోకములో మంచికి కారణమగు మంచి ప్రపంచమును మొదట ప్రస్తావించెను. కనుక ప్రపంచమును సంపాదించుటలో విశ్వాసుల అసలు ఉద్దేశము పరలోక పుణ్యములే లక్ష్యమై ఉండవలెనని ఈ దుఆ బోధనతో స్పష్టముగా అర్థమవుచున్నది. **హసనతు ద్దునియా** ( మంచి ప్రపంచము) అని సూచించి ఒక విశ్వాసి, ముస్లిం ప్రపంచమును పొందుటకు అవలంభించవలసిన ఉత్తమోత్తమ మార్గములను ప్రస్తావించెను. హసనాత్ (మంచి) పుణ్యమునకు కారణమగు ప్రతి పద్ధతితో ప్రపంచమును పొందుటకు ప్రయత్నించుము. ఇతర మానవులకు బాధ కలిగించే లేదా తోటి మనషులలో అవమానము, లజ్జకు గురి చేయు పద్ధతి కాకూడదు. అప్పుడే మంచి పరలోకమునకు కారణమగును.

(మల్ఫూజాత్ సంపుటి 2, పుట 91-92, ఎడిషన్ 1985)

పరలోకములో పుణ్యములకు కారణమయ్యే ప్రపంచమును సంపాదించుటకు మనలోని ప్రతి ఒక్కరు కృషి చేయవలెను. అంతేగాని ఇక్కడి రంగు రంగుల ప్రపంచమును చూసి మనము మన జీవిత లక్ష్యమును మరచిపోకూడదు. ఆపై ప్రళయ కాలంలో మంచి పుణ్యములను తీసుకొనుటకు బదులు అల్లాహ్ తాలా కోపమునకు కారకులము కాకూడదు. అంతేగాకా ప్రాపంచిక రంగులు, రుచులు మానవున్ని అధిక మనోవేధనకు గురిచేస్తుంటాయి. ప్రపంచములో తనకు చాలా ప్రశాంతత లభిస్తుందని మానవుడు భావించును, కాని వాస్తవానికి అది ప్రశాంతత కాదు, ఒక రకమైన ఆందోళన.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. బాహ్యా ఆస్థిపాస్తులు లేదా అధికారము, ధనము, గౌరవము, అధిక సంతానము

మానవునికి సుఖము లేదా మనశ్శాంతి, విశ్రాంతి కలిగించునని, అతడు అనుక్షణం స్వర్గములో ఉంటాడని భావించకుము. అనగా వాటిని స్వర్గ వరములని భావించకూడదు. అనగా అవి స్వర్గములో ఉన్నాయని లేదా వారికి స్వర్గము లభిస్తుందని వారు భావిస్తుంటారు. మరల ఇట్లనిరి. ఇలా ఎన్నడు కాదు. స్వర్గ వరములైన మనశ్శాంతి, సంతృప్తి సుఖము ఈ విషయములతో లభించనే లభించవు. అవి కేవలం అల్లాహ్‌లోనే లీనమైనప్పుడు మాత్రమే లభించును. ఇందుకు ప్రవక్తలు ప్రత్యేకముగా ఇబ్రాహీమ్, యాకూబ్ అలైహిస్సలాం ఉపదేశము **ఫలా తమూతున్న ఇల్లా వ అన్‌తం ముస్లిమూన్** అనగా అల్లాహ్ తాలాకు సంపూర్ణ విధేయునిగా మారనంత వరకు మీరు మరణించకూడదని గలదు. అనగా మీరు అనుక్షణం అల్లాహ్ తాలా విధేయతను అనుసరించవలెను. మరణంనకు ఒక నిర్ణయిత వ్యవధి లేదు. అంతేగాని ఒక వైపు మృత్యువు నిన్ను కబళించుటకు వచ్చినప్పుడు నీవు విధేయత నుండి దూరములో ఉండువాడవు కాకూడదు. వారు అలైహిస్సలాం ఇట్లనిరి. ప్రపంచ అభిరుచి ఒక రకమైన అపవిత్ర ఈర్ష్య కలిగించి ఆశ, దాహమును పెంచును. దాహంగొను వ్యాధి గల వ్యక్తి ఎన్ని నీళ్ళు త్రాగిన అతడి దాహం తీరదు. మంచి నీళ్ళు త్రాగు వ్యాధి గల వ్యక్తి ఎన్ని మంచి నీళ్ళు త్రాగినను అతని దాహం తీరదు, అతడు అలా త్రాగుతూనే ఉంటాడు. చివరికి అతడు ఆ వ్యాధితోనే మృతి చెందును. కనుక ఈ అనవసర అత్యాశ, కోరికల అగ్ని కూడ నరకములోని అగ్నికి చెందినదే. అది మావునికి మనశ్శాంతి, నిలకడ లేకుండా చేయును. అయోమయము, బాధ, వ్యాకులతకు గురుగునట్లు చేయును. మరల ఇట్లనిరి. కనుక మానవుడు ధనము, ఆస్తి పాస్తులు లేదా భార్యా పిల్లల ప్రేమలో ఉద్రేకము, మత్తులో పిచ్చివాడై అతని దేవుని మధ్య తెర ఏర్పాటు కాకూడదని నా మిత్రులు గమనించవలెను. (మల్ఫూజాత్ సంపుటి 2, పుట 101-1002, ఎడిషన్ 1985)

అనగా ప్రపంచము దాని సాధనాలలో అవసరమునకు మించి మునిగిపోవడం జరిగింది. అలాంటి పరిస్థితులలో వారికి మరియు అల్లాహ్ మధ్యల ఒక ఆటంకము ఏర్పడును. ఒక గోడ వారి మధ్యలో నిలుచును. ఆ స్థితిలో భక్తుడు దేవునివైపు వెళ్ళలేడు, దేవుడు భక్తునివైపు రాలేడు. అందుకే అల్లాహ్ తాలా ముందుగానే ఈ విషయాన్ని తెలుపడం జరిగింది. భక్తుడు ముందుగా నా వైపు అడుగులు వేసినచో అతని వైపు నేను వేయుదును. హదీస్‌లలో కూడ ఈ వాస్తవము గలదు. భక్తుడు ఒక్క అడుగు వేసినచో నేను రెండు అడుగులు వేయుదును. అతడు నడిచి వచ్చినచో నేను పరుగెత్తి వచ్చెదను.

(సహి బుఖారి, కితాబు త్తోహీద్, బాబ్ ఖౌలుల్లాహ్ తాలా, హదీస్ 7405).

ఆటంకములను, గోడను అడ్డు తొలిగించుకోదలచినచో ప్రపంచమును ధర్మము యొక్క బానిసను చేసినప్పుడే అవి దూరమవును. కావున వారింకా ఇట్లనిరి. ధనము, సంతానము అల్లాహ్ తాలా దాసుని మధ్య ఆటంకము ఏర్పాటు చేయును.అందుకే వాటిని ఒక ఉపద్రవముగా పేర్కొనడం జరుగుతుంది. మరల వారిట్లనిరి. వాటితో అనగా ధనముతో, సంతానముతో మానవుని కొరకు ఒక నరకము సిద్ధము చేయబడుతుంది. వాటి నుండి అతన్ని వేరుచేసినచో అతడు అతి వ్యాకులత, ఆందోళనకు గురగును. వారిట్లనిరి. రెండు వస్తువులు పరస్పరం తాకినప్పుడు ఒక వేడి పుట్టును. చేతులను పరస్పరం రాసుకున్నప్పుడు వేడి పుట్టును. అదే విధముగా రాళ్ళను రాపిడి చేసినప్పుడు నిప్పు పుట్టును. అదే విధముగా మానవుని ప్రేమ, ప్రాపంచిక ప్రేమ తాకినప్పుడు ఏర్పడే వేడి వలన అల్లాహ్ తాలా ప్రేమ దహనమైనపోవును. దేవుని ప్రేమ కనుమరుగై పోవును. మానవుని ప్రేమ మరియు ప్రాపంచిక ప్రేమ రెండు రాసుకున్నచో ఫలితము ఏమి ఏర్పడుతుంది?. అల్లాహ్ తాలా ప్రేమ అంతమొందును, నాశనమగును. మరల ఇట్లనిరి. హృదయము చీకటిమయమై అల్లాహ్ తాలాతో దూరమగును. అన్ని రకాల చెడు పనులకు బానిసఅగును. కాని ప్రాపంచిక వస్తువులతో సంబంధము అల్లాహ్ కొరకు ఏర్పడినప్పుడు, వాటి మీది ప్రేమ దేవుని ప్రేమను పెంచుకొనుటకైనచో, ప్రాపంచిక వస్తువులను కొంతవరకు ప్రేమించవచ్చునని అల్లాహ్ అనుమతించి నందున ఆ ప్రేమ దేవుని ప్రేమలో లీనమై వచ్చినచో ఆ సమయంలో దేవున్ని మరచిపోనట్లయితే ఎలాంటి ప్రతిఫలము వచ్చును?. మరల ఇట్లనిరి. ఆ రాపిడి వలన దైవేతరుల ప్రేమ దహనమైపోవును. ఆ రాపిడి జరిగినచో అల్లాహ్‌కు సాటికల్పించిన వారి ప్రేమ కాలిబూడిదైపోవును. దాని చోట ఒక కాంతి , జ్యోతి నిండిపోవును. అప్పుడు దేవుని ప్రీతియే దాసుని ప్రీతియగును, దాసుని ప్రీతియే దేవుని ప్రీతియగును. అలా చివరికి దాసుడు అల్లాహ్ తాలా ఆదేశించినదానినే కోరును. మరల ఇట్లనిరి. అతని ప్రీతికి భిన్నమైన దాసుని ప్రీతి నరకాగ్నియే అనబడును. మొత్తానికి దేవుని విడిచి పెట్టిన జీవనం ఒక నరకంతో సమానం.

(మల్ఫూజాత్ సంపుటి 2, పుట 102-103, ఎడిషన్ 1985).

మరల వారిట్లనిరి. అల్లాహ్ తాలా మీతో ఏమి కోరుకుంటున్నాడు. మీరు సంపూర్ణ ముస్మలానులు కావలెను. ముసల్మాను అనే పదం సర్వంను వీడడం అని ఉపోద్ఘతమునిస్తుంది. అనగా పూర్తిగా దేవుని వైపే మొగ్గు చూపడం. అంతేగాని ప్రయోజనం లేనప్పుడు దేవుని వైపు మొగ్గుచూపి, ప్రాపంచిక ప్రయోజనం ఉన్నప్పుడు ప్రపంచం వైపు మొగ్గు చూపడం, దేవున్ని మర్చిపోవడం కాదు. మరల వారిట్లనిరి. అల్లాహ్ తాలా ముసల్మానులను ముసల్మానులుగా పుట్టించి అనంత కరుణానుగ్రహములను కురిపించెను.అందుకు నిబంధన వారు దానిని గ్రహించాలి, అర్థం చేసుకోవాలి.

(మల్ఫూజాత్ సంపుటి 2, పుట 304, ఎడిషన్ 1985)

నేను ముందుగా తెల్పినట్లు మానవుడు బలహీనుడు. కొన్ని సందర్భాలలో ప్రాపంచిక ఆసక్తి అతనిని ప్రపంచము వైపు ఆకర్షించును. ఆ సమయంలో మానవుడు ప్రపంచం వైపు అధికముగా మొగ్గు చూపును. అల్లాహ్ తాలా అతని ధర్మము పట్ల అశ్రద్ధ చూపును. లేదా కొన్ని కార్యములలో బలహీనత ప్రదర్శించును. అల్లాహ్ తాలా ఆదేశములను మానవుడు పూర్తి స్థాయిలో తన జ్ఞప్తియందుంచుకొనడు. అతని హక్కును నెరవేర్చడు. భార్యపిల్లల హక్కును నెరవేర్చడు. జీవితంలో అనేక సమస్యలు ఎదురవుతాయి. గృహాలలో గొడవలు ప్రారంభమవుతాయి. తమ వ్యాపారంలో విశ్వసనీయతను కోల్పోతారు. వ్యాపారం వలన నమాజ్‌లను వదిలి వేస్తుంటారు. అనేక సమస్యలు ఎదురవుతుంటాయి. అందుకోసమే అల్లాహ్ తాలా మానవున్ని ఈ బలహీనతల నుండి దూరం చేయుటకు ఒక మార్గమును ఏర్పాటు చేసినాడు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించు భాగ్యం పొందినందున మనము అదృష్టవంతులము. వివిధ సందర్భాలలో వారు మనలను మార్గము నుండి వేరు కాకుండా కాపాడుకుంటూ, మార్గ దర్శనం చేస్తువస్తున్నారు.

మరల వారు అల్లాహ్ తాలా ఆదేశానుసారం మనకోసం జల్సాల నిర్వాహణను ఏర్పాటు చేసి ఒక వ్యవస్థను స్థాపించడం జరిగింది. మనం సంవత్సరములో ఒకసారి ఏకమై మన ఆధ్యాత్మికతను పెంపొందించు కొనుటకు ప్రయత్నిస్తుంటాము. కావున పాల్గొను ప్రతి సభ్యుడు ఈ జల్సా లక్ష్యమును అనగా మనము అల్లాహ్ తాలా సమీపనమునకు చేరాలని, ధర్మమునకు ప్రపంచముపై ప్రాధాన్యతనివ్వాలని సభలో పాల్గొను ప్రతి ఒక్కరు సదా గుర్తుంచుకోవాలి. ఈ స్ఫూర్తిని కేవలం తమ వరకే పరిమితం చేసుకోకూడదు, అల్లాహ్ తాలా మన నుండి ఏమి ఆశిస్తున్నాడు, మానవజీవిత ముఖ్యోద్దేశము ఏమిటనే విషయాల స్ఫూర్తిని తమ సంతానంలో కూడ నింపవలెను. ప్రపంచములో నివసించుచు

ప్రపంచమును ధర్మమునకు సేవకురాలిగా చేయుటకు అల్లాహ్ తాలా ఆదేశములు ఏమిటనే విషయమును, వాటిపై ఏ విధముగా నడుచుకోవాలనే విషయములను ప్రతి ఒక్కరు తమ సంతానమునకు మరియు వారి సంతానమునకు తెలియపర్చుతూ ఉండాలి. ఈ ప్రళయ కాలంలో మన సంస్కరణ కోసం అల్లాహ్ తాలా మనపై తన అనుగ్రహమును కురిపిస్తూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను అవతరింపజేసి, ఆ తరువాత వారి బైఅత్‌లో చేర్చి, ఎల్లప్పుడు మనము వారి ఉపదేశములను ఆచరించునట్లుగా ఇందులో మన జీవితం ఉన్నట్లుగా, మన పిల్లల భవిష్యత్తు ఉన్నట్లుగా చేసెను.

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ జీవిత పరమార్థమును వివరిస్తూ ఇట్లనిరి. "నా హస్తమున బైఅత్ చేసి ఈ సంస్థలో చేరిన విధయులందరు ప్రాపంచిక ప్రేమ తగ్గుట, తమ పోషకుడు అల్లాహ్ తాలా, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రేమ హృదయమును జయించి పరలోక ప్రయాణము అయిష్టముగా మారకుండా చేయుటయే బైఅత్ ఉద్దేశమని తెలుసుకోగలరు."

(ఆస్మాని ఫైసలా, రూహాని ఖజాయిన్ సంపుటి 4, పుట 351)

కావున అల్లాహ్ తాలా అతని ప్రవక్తతో సంపూర్ణ ప్రేమ ఏర్పడనంత వరకు ప్రపంచ ప్రేమలో తగ్గుదల ఏర్పడదు, మరణించే సమయమున మానవునికి మనశ్శాంతి కలుగదు. మరణించు సమయంలో తనకు ఉన్నటువంటి ఆందోళన దూరం కాదు. ఈ లక్ష్యము కొరకే అల్లాహ్ తాలా వారి ద్వారా ఈ పరంపరను ఏర్పాటు చేసినాడు. ఆపై మనకు ఈ పరంపరలో చేరు అవకాశమును కల్పించెను. ఇందుకోసమే వారు మన నుండి బైఅత్ తీసుకొనిరి. బైఅత్ చేయువారిపై ఈ ఉద్దేశమును బహిర్గతము చేసిరి. ఒకవేళ మనము ఈ ఉద్దేశమును పూర్తి చేయుటకు ప్రయత్నించనిచో మనం బైఅత్ చేశామని చెప్పుకోవడం వ్యర్థమే అవుతుంది. పైగా మనము హజ్రత్ మసీహ్ మౌవూద్‌ను వాస్తవాముగా గ్రహించని వారిగా, వారిని సరిగా అర్థం చేసుకోని వారిగా, వారితో చేసిన బైఅత్ హక్కును నెరవేర్చని వారిగా మిగిలిపోవుదుము.

సభల పరంపర మొదలైనప్పుడు ప్రజలు సభ ఉద్దేశాలను నెరవేర్చడం లేదని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు ఒక సభ సందర్భమున తెలిపినప్పుడు చాలా అసంతృప్తిని వ్యక్తపర్చిరి. ఈ సంవత్సరము సభను నిర్వహించనని తెల్పిరి. ఆ సంవత్సరము సభ నిర్వహించబడలేదు. ఆ సభను నిర్వహించకపోవడానికి గల కారణమును వారు ఈ విధముగా తెల్పిరి. ప్రతి స్వచ్ఛతగల విశ్వాసిని నేడు కూడ ఆ ప్రకటణ ఆందోళనకు గురి చేయును. ఆందోళన కల్గించవలెను. వారిట్లు తెల్పిరి. "ఈ సభలను నిర్వహించడానికి గల ముఖ్యోద్దేశం మరియు ప్రయోజనం ఏమిటనగా, మన జమాఅత్ ప్రజలు పదే పదే పరస్పరం కలుసుకోవడం వలన వారి హృదయం పరలోక జీవనంవైపు పూర్తిగా మ్రొగ్గు చూపాలి. వారిలో దైవభీతి కలుగవలెను. వారిలో శ్రమించుగుణం , స్వచ్ఛత,మృదు స్వభావం,నిష్ఠాపరత, దైవజ్ఞానం, పరస్పరం ప్రేమానురాగాలు, అనాసక్తి, సోదరభావాలలో ఇతరులకు ఆదర్శముగా నిలువవలెను. మరియు విధేయత, ఆతిథ్యం, సన్మార్గలక్షణం వారిలో ఉద్భవించవలెను, ఆపై ధార్మిక కార్యకలాపాలలో వారికి చాలా ఉత్సాహం కలుగవలెను.

(షహాదతుల్ ఖుర్ఆన్, రూహాని ఖజాయిన్, సంపుటి6, పుట 394)

మరల ఇట్లనిరి: "ఈ సభలు ఎలాంటి లక్ష్యము లేని ప్రాపంచిక జాతరల వలే నిర్వహించబడడం లేదు. వీటి నిర్వాహణ మంచి సంకల్పముతో, ఉత్తమ ప్రతిఫలాలను ఆశించి నిర్వహించడం జరుగుతుంది. ఇవి లేనిచో ఈ సభల నిర్వాహణ వ్యర్థమే." (షహాదతుల్ ఖుర్ఆన్, రూహాని ఖజాయిన్ సంపుటి 6, పుట 395). ఒకవేళ సద్భావనతో నిర్వహించబడనిచో, మంచి ఫలితాలు రానిచో, ఏ లక్ష్యము కొరకు ఈ జల్సాలను నిర్వహించడం జరుగుచున్నదో ఆ లక్ష్యం నెరవేరనిచో ఇవన్నియు వృథాయే, ఎలాంటి ప్రయోజనంను చేకూర్చలేవు. వారు తెల్పినట్లుగా పదే పదే కలుసుకోవడం వలన ఒక నూతన మార్పును ఏర్పుచుకోవాలి. ఇది ఎవరిని కలుసుకోవడం వలన?. ఇది హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను కలుసుకోవడం వలన. ఇటువంటి వ్యక్తులు తమ బలహీనతల వలన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతువస్సలాం జీవితములో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం అసంతృప్తికి కారకులైనప్పుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అసంతృప్తికి కారకులైన వారి కోవకు చెందిన వారు సంఖ్యా పరంగా నేడు ఎందరున్నారో అల్లాహ్ తాలాకే తెలుసు. మన స్థితి ఎలా ఉన్నది. మనము ఏ కోవకు చెందినవారమగుదుము అని ఈ కోణములో ప్రతి ఒక్కరు తమ ఆత్మ పరిశీలన చేసుకోవలసిన అవసరమున్నది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అసంతృప్తికి గురి అయినా వారిలో మనం చేరడం లేదుకదా?. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆశించిన ప్రమాణము లేనిచో సభలో పాల్గొనుటకు మనము అర్హులము కాదు. మనము అర్హులమా? కాదా? ఇది కూడ చూసుకోవాలి. మనము జన్మతా అహ్మదీయులమైనందున లేదా పురాతన అహ్మదీయులైనందునా లేకా మనము బైఅత్ చేసి చాలా కాలమైనందున లేక మన పూర్వీకులు మహాత్ములైనందున వారి సంతానముగా మనము జల్సాలో పాల్గొనుచున్నచో మనము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆశించినట్లుగా జల్సాలో పాల్గొను ఉద్దేశమును పూర్తి చేయడం లేదని అర్థం. లేదా మనము ఆ లక్ష్యమును నెరవేర్చుకై తమ పూర్తి స్థాయి సామర్థ్యములను ఖర్చుచేయుదుము, లేదా ఖర్చు చేయుటకు ప్రయత్నించెదమనే సంకల్పముతో జల్సాలో పాల్గొనడం లేదని అర్థం. ఒకవేళ ఈ సంకల్పము మనకు లేనిచో మనం జల్సాలో పాల్గొనడం నిజానికి జాతరలో పాల్గొనడంతో సమానమగును. కావున ఈ విషయము వలన ప్రతి విధేయుడైన అహ్మదీ హృదయములో తప్పకుండా కలత ఏర్పడవలెను. నేడు ప్రతి సంవత్సరము ప్రపంచములోని వివిధ దేశములలో సభలు జరుగుచున్నవి. కొన్నింటిలో నేను పాల్గొంటాను. కొన్నింటిలో ఎం.టి.ఏ మాధ్యమముతో పాల్గొంటాను. మీలోని కొందరు యూరప్‌లోని అన్ని సభలలో పాల్గొంటారు. అనేక సభలలో పాల్గొంటున్న కొందరు ఇప్పుడు నా ముందు కూర్చున్నారు కూడ. యు.కే జల్సా తరువాత, జర్మని జల్సాలో కూడ పాల్గొన్నవారు అనేకులు గలరు. అన్ని జల్సాలలో జల్సా నిర్వాహన యొక్క ముఖ్యోద్దేశం, ధార్మిక విజ్ఞానం, ఆధ్యాత్మిక ప్రగతిని గూర్చియే ప్రసంగించబడుతాయి. ఉపన్యాసములు కొనసాగుతాయి. ఎంతో పవిత్రతను నెలకొల్పుచున్న వాతవరణంను మేము ఆస్వాదించామని చాలా మంది నాకు లేఖలు వ్రాస్తుంటారు. పరస్పరం సోదరభావంను, ప్రేమానురాగాలను మేము పొందినామని తెల్పుతుంటారు. మాతో వచ్చిన కొందరు అతిథులు కూడ ఆయా వాతవారణంను వీక్షించి చాలా ప్రభావితులైనారని కూడ వ్రాస్తుంటారు. ఒకే సంవత్సరములో ఒకటి కంటే ఎక్కువ సభలలో పాల్గొన్నందుకు ఈ పరిసరాల వలన మన జీవితంలో ఒక స్పష్టమైన మార్పు రావలెను. సంవత్సరానికి ఒక్కసారి జల్సాలో పాల్గొన్నచో మీలో ఒక స్పష్టమైన మార్పు ఏర్పడి మీకు పరలోక ప్రయాణం అయిష్టంగా మారకుండా ఉండుటకు, అల్లాహ్ మరియు అతని దాసుల హక్కులను చెల్లించుటకు ప్రత్యేక శ్రద్ధ ఏర్పడాలని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పిలుపునిచ్చిన ఆకాలం నేడు ఎక్కడ ఉన్నది?. కాని నేడు కొందరు వ్యక్తులు ఒకే సంవత్సరములో ఒకటి కంటే ఎక్కువ సభలలో పాల్గొంటారు. ఇటువంటి స్థితులలో ఎంత గొప్ప మార్పు ఏర్పడాలో మీరే ఆలోచించండి. నిస్సందేహముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు

వస్సలాంతో జరిగే ఒక్క భేటియే అనేక సభల కంటే అధిక శుభము కలిగి యుండేది. వారితో భేటి అయినా తరువాత ఒక స్పష్టమైన మార్పు ఏర్పడేది. మొత్తానికి ప్రవక్తలకు ఒక ప్రత్యేక స్థానం ఉంటుంది. కాని నేడు వరసగా అనేక సభలను చూచుట, పాల్గొనడం వలన కొంతైనా పవిత్ర మార్పు ఏర్పడవలెను. నేడు కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఉపదేశాలను ప్రసంగించడం జరుగుతుంది. వారి పదాలనే ఉచ్చరించడం జరుగుతుంది. అంతకు మించి ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలను, వారి ఉచ్చరణలను అనేక ఉపన్యాసాలలో ప్రసంగించడం జరుగుతుంది. ఆపై అల్లాహ్ తాలా వాక్యములను కూడ విపులీకరించి తెలుపడం జరుగుతుంది. కావున మానవుడు సంకల్పించుకున్నచో సదుద్దేశమును కల్గి ఉన్నచో నేడు కూడ ఒక పవిత్రమైన మార్పు ఏర్పడు అవకాశాలు గలవు. వర్తమాన ఖలీఫా కూడ ఏమైన ప్రసంగించినచో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రాతినిథ్యం వహిస్తూనే ప్రసంగించడం జరుగుతుంది. ఖిలాఫత్ స్థిరంగా ఉండడం, దానితో అనుసందానించ బడడం వలన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం శుభములను కూడ పొందవచ్చుననే శుభవార్తను కూడ వారు అల్లాహ్ తాలాతో పొంది మనకు అందించడం జరిగింది. పైగా ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ ఈ శుభవార్తను అందించిరి. ఈ విషయమును గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విధముగా తెల్పిరి. ఆ శుభములు అనగా ఖిలాఫత్ శుభములు కొనసాగుచుండును అనే వాగ్దానము మీ కొరకే చేయబడింది. కావున నేడు ఈ సందర్భమున ఈ అంశంనుండి ప్రయోజనం పొందుచూ ఎం.టి.ఏ వినుటకు ప్రత్యేక శ్రద్ధ చూపించాలని కూడ నేను సూచించుచున్నాను.

పాకిస్తాన్‌లో సభలపై నిషేదం గలదు. అక్కడి ప్రజలు ఈ కోణములో నిస్సహాయులుగా యున్నారు. కనుక ఎం.టి.ఏ ద్వారా కనీసం క్రమం తప్పకుండా ఖుత్బాలను వినండి. చూడండి, జల్సాలను వీక్షించండి, వాటిని ఆచరించుటకు ప్రయత్నించండి. ఆ నిస్సహాయతను దూరం చేయుటకు అల్లాహ్ తాలా ఈ విధముగా కూడ ఒక మార్గమును సుమగం చేశాడు. సభా కార్యక్రమాలను ఎం.టి.ఏ ద్వారా తిలికించి, విని, వాటితో లబ్ది పొందుటకు ప్రయత్నించండి. తద్వారా 60, 70 శాతం దాహము తీరును. తలచుకున్ననచో 100 శాతం పవిత్ర మార్పు ఏర్పడవచ్చును. ఇప్పుడు యూరప్‌నకు చేరిన మీతో నేను చెప్పదలిచినదేమనగా మీరు సభలలో పాల్గొంటున్నారు. కొందరు ఒకే సంవత్సరము ఒకటి కంటే ఎక్కువ సభలలో పాల్గొంటున్నారు. నేను చెప్పినట్లు ఇక్కడికి వచ్చిన వారు తమ జీవితంలో ఒక మార్పును కల్గించుకోవలెను. అల్లాహ్ అందించిన ఈ శిక్షణ శిబిరం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఆశయముల మేరకు ప్రపంచమును తమ సేవకురాలిగా చేసుకొని ఒక పవిత్ర మార్పు కలిగించుకున్నప్పుడే ఇందులో పాల్గొనుట లాభదాయక మగును. ఇక్కడికి వచ్చినందున సభా కార్యక్రమాలను శ్రద్ధగా వినండి. తమలో పవిత్ర మార్పు ఏర్పాటు చేసుకొను ఉద్దేశముతో ఇక్కడి విషయములను శ్రద్ధగా వినండి.


జల్సా కార్యక్రమాలను శ్రద్ధగా వినాలని చూచిస్తూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక సందర్భమున ఇలా తెల్పిరి. " అందరు శ్రద్ధతో ఆలకించవలెను. పూర్తి ఆలోచన ధోరణితో, అన్వేషణ దృక్పథంతో వినవలెను. ఎందుకనగా ఇది విశ్వాసంనకు చెందిన అంశం. " వారు ఈ పదమును ఉచ్చరించిరి." ఇది విశ్వాసంనకు చెందిన అంశం." ఇది సాధారణ విషయం కాదు. సాధారణ పదం కాదు. ఎంతో ఆలోచింపజేయు పదం ఇది. ఎందుకనగా ఇది విశ్వాసంతో కూడిన అంశం. " ఇందులో నిర్లక్ష్యం, అశ్రద్ధ, అలసత్వం ప్రదర్శించినచో చాలా పెద్ద దుష్పరిణామాలు ఏర్పడును. విశ్వాసంలో అశ్రద్ధ చూపువారిని ఉద్దేశించి ఏదైన ప్రసంగించినచో వారు శ్రద్ధగా ఆలకించరు. ప్రసంగించేవారు ఎంత మనోరంజకముగా ప్రసంగించినను, ఎంతో ప్రయోజనకరముగా ఉన్నను వారికి ఏ విధముగాను ప్రయోజనం చేకూర్చలేదు. ఇలాంటి వారి గురించియే వారికి చెవులు ఉన్నను వినలేరు. హృదయము ఉన్నను అర్థం చేసుకోలేరు. కావున గుర్తుంచుకోవలసిన విషయమేమనగా మీ కొరకు ప్రసంగించు విషయమును శ్రద్ధగా ఆలకించుము, ఆలోచించుము. ఎందుకనగా ఇలాంటి వారు చాలా కాలం ప్రయోజనం చేకూర్చు వారి వెంట యున్నను ఎలాంటి ప్రయోజనంను పొందలేరు. "

(మల్ఫూజాత్ సంపుటి 3, పుట 142-143)

జల్సాలలో పాల్గొనికూడ జల్సాలతో ప్రయోజనం పొందని వారిని గూర్చి వారు పై విధముగా హెచ్చరించిరి. నినాదాలను ఎంతో గట్టిగా పలుకుతుంటారు, ఎంతో పెద్దగా నినాదాలు చేస్తుంటారు. కాని అల్లాహ్ తాలా వైభవమును తెల్పు ఈ నినాదములు కొన్ని క్షణాలలోనే మనస్సులో నుండి మాయమైపోతాయి. కావున ఎక్కడైనా మనము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెల్పినట్లుగా జల్సాల నుండి ప్రయోజనం పొందని వారి శాఖలోనైతే చేరడం లేదు కదా? అని ప్రతి ఒక్కరు తమను తాము ఆత్మపరిశీలన చేసుకోవాలి.

జల్సాలో పాల్గొనుటకు మనము ఇక్కడికి వచ్చినప్పుడు పాల్గొను ప్రతి వ్యక్తి జల్సా యొక్క అన్ని కార్యక్రమాలలో తప్పక పాల్గొనవలెను. ఓర్పుతో, సహనంతో కూర్చొని ఉపన్యాసములన్నింటిని శ్రద్ధగా వినాలి. ప్రసంగించిన అంశాల నుండి విజ్ఞాన, ఆచరణాత్మక ప్రయోజనంను పొందవలెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఉపన్యాసములను శ్రద్ధగా ఆలకించుటను గూర్చి తెల్పుచూ ఇట్లనిరి. " అతిథులందరు శ్రద్ధతో ఆలకించవలెను. నేను నా జమాఅత్ సభ్యుల కోసం, నా వ్యక్తిత్వం కోసం, నా కోసం కోరుకొనునదేమనగా ప్రసంగాలలో బాహ్యామైన పదాలు ఉచ్చరింపులను ఇష్టపడకూడదు. ఉపన్యాసకుడు ఎంత అద్భుతముగా ఉపన్యసించాడు అనే పదాలకే మనము పరిమితం కాకూడదు. పదాలలో ఎంతటి చాతుర్యం గలదు అని చూడకూడదు. ఇలాంటి విషయాలను నేను ఏ మాత్రం ఇష్టపడను. "కేవలం ఉపన్యాసకుడి ఆహా భావాలను నేను పట్టించుకోను. " నేను ఎలాంటి కల్పితమును, మోహమాటంను ఇష్టపడను. ఇదే నా స్వభావం, అభిష్టం. కేవలం అల్లాహ్ తాలా కొరకే కార్యములు ఆచరించవలెను, అల్లాహ్ ప్రీతి కొరకు మాత్రమే ఉపన్యసించాలి. "





(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 398-399)

"ముస్లిములు అవమాన, క్షీణత స్థితికి చేరుకొనుటకు గల కారణము కూడ ఇదే. భారి సమావేశాలు నిర్వహించబడుతాయి. సభలు నిర్వహించబడుతాయి. గొప్ప గొప్ప చాతుర్యవేత్తలు ప్రసంగాలు చేస్తుంటారు. ఉపన్యాసకులు ఉపన్యసించెదరు. కవుల కవితలపై రోదిస్తుంటారు. అయినా కూడ అవి ప్రభావం ఎందుకు చూపడం లేదు. సమాజం రోజు రోజుకు అభివృద్ధి చెందుటకు బదులు ఎందుకు దిగజారుతుంది. అందుకు గల కారణమేమనగా ఆయా సమావేశాలలో పాల్గొనువారు స్వచ్ఛతతో పాల్గొనరు. "

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 401, ఎడిషన్ 1985)

వారిలో స్వచ్ఛత ఉండదు. కేవలం చూడడానికే ఉపన్యాసాలు, పదాలకే అంకితమయ్యే ప్రసంగాలు. ఆలకించు వారు కేవలం ఆనందమును పొందెదరు. అంతేగాని వారిలో స్వచ్ఛత ఏర్పడదు.

ఇది హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అభిష్టం. వారిని అనుసరించే వారి కొరకు ఇది వారి ఆకాంక్ష. ఉపన్యాసముల ద్వారా, ఉపన్యాసకుల ద్వారా తాత్కాలిక ఆనందమును పొందకున్ననుప్రసంగ స్ఫూర్తిని గ్రహించి దానిని తమ జీవిత దినచర్యగా మలుచుకోవాలి. ఒకవేళ కేవలం ఉపన్యాసములను ఆలకించి, జల్సా ప్రాంగణము నుండి బయటికి వచ్చి వాటిని విడిచిపెట్టినచో అది అభివృద్ధికి శుభసూచకం అనబడదు. అవి కేవలం దిగజారుడు తనానికి నిదర్శమగును. ముసల్మానులు నేడు ఎదుర్కొంటున్న క్లిష్టపరిస్థితికి, క్షీణదశకు గల కారణం కూడ ఇదే. మహా గొప్ప ఉపన్యాసకుల ప్రసంగములను వింటారు కాని ఆచరించరు. ఆచరణ దాదాపు శూన్యమే కాదు అసలు లేనే లేదు. ఆచరించని జాతి ఎన్నటికి అభివృద్ధి చెందదు. మాటలు తప్ప ఆచరణ లేదని నేటి ముస్లిముల స్థాయి స్పష్టముగా నిరూపించుచున్నది. ఆచరణ యున్నచో నేడీ స్థితి ఏర్పడేది కాదు. ముస్లిములలో ఏర్పడిన బలహీనతలను దూరం చేసుకోవాలనే ఉద్దేశముతో నేడు మనము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించినాము. లేనిచో ఎలాంటి ప్రయోజనము లేదు. ఒకవైపు మనము ప్రపంచమును ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పతాకం క్రిందికి తీసుకవచ్చెదమని వాగ్దానాలు చేస్తుంటాము. కాని రెండవ వైపు ప్రపంచమే మనపై ఆధిపత్యం చెలాయిస్తుంది. కొంతమంది కేవలం తమ మిత్రులను కలుసుకోవడం కోసం జల్సాలలో పాల్గొనుటకు రాగా మరి కొందరు కొంత వరకు జల్సాలు ఆలకించుటకు వస్తున్నారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెల్పిన జల్సా ప్రాముఖ్యతలలో ఇది ఒక చిన్న ప్రాముఖ్యత. పరస్పరం సోదర భావం ఏర్పడాలి, అహ్మదీయుల మధ్య ప్రేమానురాగాలు ఏర్పడాలి, సోదరులుగా కలసి మెలసి ఉండాలి. అల్లాహ్ తాలా హక్కులను నెరవేర్చుట వైపు ఒక ప్రత్యేక శ్రద్ధ ఏర్పడాలి. జమాఅత్ పటిష్టం కావాలి. అందరం ఒక్కటే అనే భావన కలుగాలి.

కనుక ఇక్కడికి వచ్చే అసలు ఉద్దేశమును దృష్టియందు ఉంచుకోగలరు. అనగా జల్సాలను వినాలి, వాటిని ఆచరించాలి. ఈ ఉద్దేశమును పొందుటకు అల్లాహ్ తాలా ప్రతి ఒక్కరిని అనుగ్రహించుగాకా!. జల్సా శుభముల నుండి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దుఆల శుభములనుండి మనము ప్రయోజనం పొందు వారము కావలెను.

తమ, సంభాషణలు, ఆచరణల ద్వారా ప్రపంచానికి ఇస్లాం స్వచ్ఛమైన రూపంను చూపించువారలుగా తీర్చుదిద్దును గాకా! ప్రపంచం ప్రతి అహ్మదీయుడికి అథమ స్థాయిలో ఉండుగాకా! వారి ముఖ్యోద్దేశం కేవలం అల్లాహ్ తాలా ప్రీతి మరియు ధార్మికత కావలయును. అల్లాహ్ తాలా ప్రీతి యొక్క వాస్తవమును అర్థం చేసుకొనువారు అల్లాహ్ తాలా హక్కులను చెల్లించు వారిగా మారిపోవుదురు. అతని దాసుల హక్కులను చెల్లించు వారిగా మారుదురు. శాంతి, సామరస్యాలతో, ప్రేమానురాగాలతో నడుచుకొను వారగుదురు. నేడు ప్రపంచానికి వీటి అవసరమే గలదు. నేడు ప్రపంచములో అలుముకున్న ఈ సంక్లిష్ట పరిస్థితులను దూరం చేయదలచినచో ప్రపంచీకుల దృష్టిని వారి సృష్టికర్తవైపు మరలించవలెను. ప్రజల హక్కులను నెరవేర్చువారిగా తీర్చిదిద్దవలెను. నేడు ప్రతి అహ్మదీయుడికి ఇదొక పెద్ద బాధ్యత. ఈ విషయాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించవలెను.

నిర్వాహణ పరముగా సభను గూర్చి కొన్ని విషయాలను ప్రస్తావించదలిచాను. అన్నిటికన్న ముఖ్యమైన విషయమేమనగా సభ కొరకు తీసుకున్న ఈ పరిసరాలను దృష్టిలో ఉంచుకోగలరు. యాజమాన్యమునకు ఎలాంటి ఇబ్బంది కలుగకూడదు. బయటికి వెళ్ళినప్పుడు పొరుగు వారికి ఎలాంటి ఇబ్బంది ఏర్పడకూడదు. ఇందులో ఎలాంటి నిర్లక్ష్యము తగదు. అప్పుడే ముస్లిమేతరులకు నిజమైన ఇస్లాంను గూర్చి తెలియును. అహ్మదీయులు పొరుగు వారి హక్కులను చెల్లించువారని, చట్టమును పాటించువారని, ఇంత అధిక సంఖ్యలో సమావేశంను నిర్వహించినను ఎలాంటి ఇబ్బంది కల్గించలేదని తెలియును. సభ అసలు ఉద్దేశమైన దుఆను కూడ దృష్టియందుంచుకొనుము. దూరుద్ పఠించగలరు. దైవస్మరణలో సమయము గడపండి. ఇంతకు ముందు నేను తెల్పినట్లుగా సభా ప్రసంగములను శ్రద్ధగా వినండి. ఇందుకు తగు ఏర్పాట్లు చేసుకోగలరు. సభ జరుగుచున్నంత వరకు అన్ని కార్యక్రమాలలో పాల్గొనండి. ఉపన్యాసములను వినండి. తద్వారా మీరు మీ పిల్లలను తీర్చి దిద్దవచ్చును. రాబోవు భావి తరాలను సంస్కరించవచ్చును.

సభ ప్రాముఖ్యత ఏమిటో వారికి అర్థమయ్యేలా నడుచుకోగలరు. సభలలో పరస్పరం కూడ కొన్ని అవాంఛిత సంఘటనలు చోటుచేసుకుంటాయి. పాత తగాదాలు కొనసాగుచున్నచో ఒకే చోట కలసినప్పుడు అవి గుర్తుకు వచ్చును. కనుక ఈ ప్రాంగణములో పూర్తి శాంతిని పాటించండి. పరస్పరం బాధ కలిగించే విధముగా వ్యవహరించకండి. దీని వలన ప్రజలపై కూడ తప్పుడు ప్రభావము పడును.

అల్లాహ్ తాలా అన్ని విధాలా సభను జయప్రదం చేయుగాకా!. ఈ సభ జరుగుచున్న రోజులలో దుఆలు కూడ చేయండి. నమాజ్‌ల వైపు కూడ దృష్టిని సారించండి. అల్లాహ్ తాలా తామందిరిని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం దుఆలకు వారసులుగా చేయుగాకా!.

| హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఉపదేశములు | "మీకు ఇహలోక పరలోక సాఫల్యము కలగాలని, ప్రజల హృదయాలను జయించాలని మీరు ఆశించుచున్నచో పవిత్రతను ఆచరించుము. తమను తాము చక్కదిద్దుకొని ఇతరులకు ఆదర్శముగా నిలువగలరు. అప్పుడు మీరు సఫలమగుదురు." (ఖుత్బా జుమా 1 జనవరి 216) |
|---|---|

దుఆ ఆశించువారు: దర్గా , జమాఅత్ అహ్మదియ్య విశాఖపట్నం. (ఆంధ్ర ప్రదేశ్)

| ఇమామ్ వాఖ్యములు | "ముస్లిములు పవిత్ర ఖుర్‌ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సా ధించరు" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379) |
|---|---|

దుఆ ఆశించువారు: మహ్మూద్ అహ్మద్ బాబు, అమీర్ జిల్లా మహ్బూబ్ నగర్ (తెలంగాణ)

( 2వ పేజీ తరువాత చదువుము.)

అమ్మాజాన్ (రజి) అడుగుజాడలలోని నడిచి మన బాలలకు సరియైన శిక్షణ ఇచ్చేవారమగుదుముగాక! ఆహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనము "స్వర్గము తుల్లుల పాదముల క్రింద నున్నదను విషయమునకు సరైన అర్హులగుదుముగాక! ఆమీన్

హ్రజత్ అమ్మాజాన్ (రజి) ఎంతో సాధారణ స్వభావము కలిగి యుండిరి. వారి వస్త్రధారణ ఎంతో సున్నితమైన, సాధారణ, ముసుగు పరంగా ఉత్తమముగా యుండేది. సామాన్యముగా వారు ఢిల్లీ వస్త్రధారణ అయినా పైజామా, పొడగాటి చొక్కా, పొడగాటి చున్నీ ధరించేవారు. సుగంధమును హ్రజత్ అమ్మాజాన్ (రజి) చాలా ఇష్టపడేవారు. దక్షిణపు అగర్‌బత్తీ, బర్‌మఖీ ఇష్టముగా ఉపయోగించేవారు. పరిశుభ్రత పట్ల అతిగా శ్రద్ధ తీసుకునేవారు. తమ దుస్తులతో పాటు గృహమును పరిశుభ్రముగా యుంచేవారు.

వారి గది సుగంధముతో కళకళలాడేది. వారి కొరకు హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అత్తరు, మల్లెపువ్వుల నూనె ప్రత్యేకంగా తెప్పించేవారు.

వారు ఎంతో ఆనంద స్వభావము కలిగియుండిరి. నిడిచి విహారముకు పోవుట వారికి చాలా ఇష్టముండేది. హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జీవితములో వారితో కూడ నడిచి విహారమునకు పోయేవారు. ఉదయం నమాజ్ తర్వాత పోయేవారు. మొదట చిరంజీవులు, మిత్రులు, జమాఅత్ సభ్యులైన విధేయుల గృహములకు పోయేవారు. అందరి యోగక్షేమాలు అడిగి తెలుసుకునేవారు. రోగులను పరామర్శించేవారు. పిల్లలకు చికిత్స చేసేవారు. సాయంత్రం కూడ విహారమునకు పోయే వారు.

సంక్షిప్తముగా చెప్పాలంటే వారు గొప్ప సద్గుణములు కలిగియుండిరి. ప్రియమైన యజమాని హ్రజత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం సత్‌ప్రవర్తనలు, పద్ధతి, హదీసును పూర్తిగా అనుసరించేవారు. వారి ఈ ఉన్నత ఉదాహరణను జమాఅత్ చూచినది. వారిని ప్రేమించి, ఆప్యాయతను పొందినది. వారు జమాఅత్ కొరకు నిజమైన తల్లిని మించి యుండిరి.

వారి రజియల్లాహు అన్‌హు మృతి సమీపించినప్పుడు జమాఅత్ మొత్తం ఎంతో ఎక్కి ఎక్కి విలపించెను. రోధించుచు దైవ స్థానములో తమ నిజమైన తల్లి కొరకు యాచించునట్లు దుఆ చేసెను. కాని దైవ నిర్ణయము సమీపించెను. అతని పిలుపు వచ్చియుండెను. 25 రోజులు అనారోగ్యముగా గడిపి 20 ఏప్రిల్ 1952 తేదీన పరమపదించిరి. ఆ ప్రియమైన గొప్ప తల్లి మనలను విడిచి తమ నిజమైన పోషకుని వద్దకు వెళ్లిపోయిరి.

موت نے چھینا ہے ہم سے جسم خاکی بالیقیں     چھین لے وہ یاد بھی تیری یہ ممکن ہی نہیں
تیرے جانے سے تیری یادیں تو جا سکتی نہیں     کارنامے تیرے تاریخیں بھلا سکتی نہیں

అనగా నిశ్చయముగా మరణము మనతో శరీరమును లాక్కొనెను. కాని ఆ స్మరణను నీవు లాక్కొనలేవు. నీవు వెళ్లిపోవడంతో నీ స్మృతులు వెళ్లిపోలేవు. నీ ఘనకార్యములను చరిత్ర విస్మరించలేదు.

కఫన్ కొరకు హ్రజత్ అమ్మాజాన్ (రజి) ఖాదియాన్ నుండి ఒక వస్త్రము తీసుకొనిపోయియుండిరి. దీనిని నా కఫన్ కొరకు పెట్టుకున్నాని తరచు అనేవారు. దీనితో పాటు కఫన్‌తో తొడిగించుటకు హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ధరించిన ఒక చొక్కా కూడ యుండెటను. కనుక ముందుగా వారికి ఆ పవిత్ర చొక్కా తొడిగించి అదే కఫన్ తొడిగించబడెను. బహిష్తి మఖ్బరహ్ రబ్వాలో తాత్కాలికముగా వారిని సహాధి చేయనైనది.

హ్రజత్ అమ్మాజాన్ (రజి) మరణము తర్వాత హ్రజత్ నవాబ్ ముబారకహ్ బేగం రజియల్లాహు అన్‌హా ఒక వ్యాసములో ఇట్లు వ్రాసిరి.

"హ్రజత్ అమ్మాజాన్ (రజి) అసాధారణ రీతిలో ప్రేమించే తల్లిగానె కాదు. వారు ఈ లోకములో లేనందుకు సత్‌ప్రస్తావన జరగాలని మాత్రమే కాదు. నాకు వారితో ప్రత్యేక ప్రేమానురాగం యున్నదనే కాదు, వాస్తవముగా హ్రజత్ అమ్మాజాన్ (రజి) ను అల్లాహ్ అవతారపురుషునికి ఎన్నుకునే విధముగా అర్హురాలిగా తీర్చిదిద్దెను. వీరిని తమ ప్రత్యేక అనుగ్రహముగా చేసి తమ అవతారునికి ప్రసాదించెను". ..... నా తల్లి నిరుపమాణ తల్లి. అహ్మదీయులందరి తల్లి జిందాబాద్, జిందాబాద్. హ్రజత్ నుస్రత్ జహాఁ బేగం సాహిబహ్".

అన్ని రకాలుగా గర్వించదగ్గ పవిత్ర స్త్రీ వ్యక్తిత్వము కలిగియుండిరి హ్రజత్ అమ్మాజాన్ (రజి). ఒక గొప్ప సత్పురుషుని కుమార్తె వారు. ఆచరణాత్మక విద్యావంతు సోదరి వారు. హ్రజత్ ఇమాముజ్జమాన్, వర్తమాన మహ్దీ సతీమణి వారు. శుభశార్తతో కలిగిన సంతానమునకు తల్లి వారు. ఉత్తమోత్తమ సద్గుణములు కలిగియున్న వారిని మా తల్లిగా ప్రసాదించెనని వారి ఉన్నత వ్యక్తిత్వముపై జమాఅత్ ప్రతి సభ్యునికి గర్వము యుండెను. అవునవును! జమాఅత్ సభ్యులను తమ పిల్లలని అనే తల్లి.

بے صداؤں کی صدا اے بے زبانوں کی زباں     تا ابد قائم رہے تیری وفا کی داستانیں
تیرا وجود نعمتِ عظمٰی سے کم نہ تھا     احسان تھا وہ ہم پہ خدائے کریم کا
وہ دور کیف آفریں یوں ختم ہوگیا     جنت سے گویا آیا تھا جھونکا نسیم کا

అనగా ధ్వని లేని వారి ధ్వని, నాలుక వారికి తల్లి, నీ విశ్వసనీయత కథలు ప్రళయ దినము వరకు యుండుగాక! నీ ఉనికి గొప్ప అనుగ్రహాము కంటే తక్కువ కాకుండెను. వారు మాపై దైవ ఉపకారముగా యుండిరి. ఆ మహా అద్భుత యుగము ముగిసిపోయినది. స్వర్గము నుండి ఒక పరిమళం వచ్చినట్లు వచ్చెను.

اللهم صل على محمد وعلى آل محمد وبارك وسلم انك حميد مجيد

## ప్రత్యేక ప్రార్థనల విజ్ఞాపణ

అసత్య కేసులలో చిక్కింపబడి సంవత్సరముల కొలది ఖైదీలుగా పాకిస్తాన్ జైళ్ళలో ఉన్న మన పీడిత అహ్మదీయులందరిని అల్లాహ్ తాలా తన అనుగ్రహముతో గౌరవప్రదంగా విడుదల చేసి వారందరికి తన కరుణ, కటాక్షములతో రక్షణ కల్పిస్తూ వారికి తారసపడే దుష్టముల నుండి రక్షించు గాక ! ఆమీన్

జమాఅత్ సభ్యులందరు ఇందు కొరకు ప్రత్యేక దుఆలు చేయగలరు,

***"అల్లాహుమ్మ ఇన్నా నజ్అలుక ఫీ నుహూరిహిం వనవూజుబిక మిన్ షురూరిహిం"***

| ఇమామ్ వాక్యములు | "ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసా దించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344) |
|---|---|

దుఆ ఆశించువారు: ముహమ్మద్ నజీర్ అహ్మద్, అమీర్ జిల్లా వరంగల్ (తెలంగాణ)

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None
మస్రూర్ హొటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ

(సవరణ తరువాత)

అనువాదం: అల్లాహ్ తాలా మా కొరకు వ్రాసి పెట్టిన ఆపద తప్ప మరే ఆపద మాకు సంభవించదు. అతడే మా సర్వాధికారి. కావున విశ్వాసులు అల్లాహ్‌నే నమ్మవలయును. (తౌబహ్: 51)

కృతజ్ఞత స్థానమిది. ఆంగ్లేయ ప్రభుత్వం దేవుని భక్తులపై దయచూపుతూ ప్లేగ్ వ్యాధి నుండి కాపాడుటకు మరొకసారి టీకాల కార్యక్రమములను చేపట్టినది. దేవుని దాసుల ఉజ్వల భవిషత్తు కోసం కొన్ని లక్షల రూపాయలను ఖర్చు చేయుటకు సముఖతను చూపింది. వాస్తవానికి ఇంత గొప్ప ఘనకార్యమును తలపెట్టిన ఈ ప్రభుత్వంను వివేకవంతులైన ప్రజానికం కృతజ్ఞతలతో ఆహ్వానించాలి. టీకాలను గూర్చి చెడు అభిప్రాయమును కల్గినవారంత మూర్ఖులు, తమ ప్రాణానికి స్వయం శత్రువులు. ఎందుకనగా ఎన్నో సార్లు ఎదురైనా అనుభవంతో తెలుపునదేమనగాఈ ప్రభుత్వం అతి భయంకరమైన వ్యాధులకు చికిత్సలు చేయించడమే గాకుండా ,పలుసార్లు పరిశోధన చేసిన తరువాతయే ఇలాంటి ప్రయోజనము చేకూర్చు చర్యలను ముందుస్తు చర్యగా చేపడుతుంది. ఏ ఉత్తమమైన ప్రయోజనమును చేకూర్చడం కోసం ఈ ప్రభుత్వం లక్షలాది రూపాయలను ఖర్చు చేస్తుందో, ఇప్పటికి చేసింది. ఇది చాలా గొప్ప విషయం. మరియు మానవ ఆలోచనలకు అంతుచిక్కనిది. వాస్తవానికి ఈ ప్రభుత్వం చేపట్టిన ఈ సమస్యాత్మక కార్యక్రమము, చూపునట్టి ప్రత్యేక శ్రద్ధవలన దానికి ఎలాంటి ప్రయోజనం లేదు. కావున ఇలాంటి ప్రభుత్వంను అభినందించాలి. ఈ కార్యక్రమమును అనుమానించునట్టి స్థాయికి దిగజారిన ఈ ప్రజానికం చాలా దురదృష్టవంతులు. నేటి వరకు ఈ ప్రపంచములో ఈ ప్రభత్వం చేపట్టిన ముందస్తు జాగ్రత చర్యలకై తీసుకున్న ఉపాయములలో టీకాలు చేయించాలనే ఉపాయం కూడ ఉన్నతమైనదనుటలో ఎలాంటి సందేహం లేదు. ఈ ఉపాయం ప్రయోజనాన్ని చేకూర్చిందనే విషయాన్ని ఎవరు తిరస్కరించలేరు. ప్రజాశేయస్సు కోసం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని అనుసరిస్తూ, ప్రజల ప్రాణాల పట్ల ప్రభుత్వానికి ఉన్న ఆవేదనను దూరం చేయవలసిన బాధ్యత ప్రజానికంపై గలదు. కాని మేము ఎంతో వినయముగా ఈ ఉపకార ప్రభుత్వానికి చేయు విన్నపమేనగా!, ఒకవేళ మాకు ఆకాశ అడ్డంకులు లేనిచో ప్రజానికంలో అందరి కన్న ముందు మేమే టీకాలు వేయించుకునే వారము. ఆ ఆకాశ అడ్డంకి ఏమిటనగా, నేటి కాలంలో మానవులందరికి ఒక ఆకాశ కరుణా ప్రపూర్ణ చిహ్నమును చూపించాలని అల్లాహ్ ఆశిస్తున్నాడు. కావున అతడే నన్ను ఉద్దేశించి ఇట్లనెను. నీవు మరియు నీ గృహ నలు గోడల మధ్యలో ఉండు వాడు, సంపూర్ణ విధేయతతో, అనుసరణతో, స్వచ్ఛమైన నిష్టాపరతతో నీకు అంకితమైపోవు వారందరు ప్లేగ్‌వ్యాధి నుండి రక్షించబడుదురు. ఈ చివరి కాలంలో దేవుడు జాతుల మధ్య గల వ్యత్యాసములను బహిర్గతం చేసి తన చిహ్నమును ప్రదర్శించును. కాని పరిపూర్ణ స్థాయిలో విధేయత చూపని వాడు మీలోని వాడు కాదు. వారికోసం నీవు బాధ పడకుము. ఇది దైవాజ్ఞ. ఈ కారణం చేత మాకు, మా గృహ నాలుగు గోడల మధ్య ఉన్నవారికి టీకాలు వేయించుకోవలసిన అవసరం లేదు. ఎందుకనగా నేను ఇప్పుడే ప్రస్తావించినట్లుగా నేటి నుండి చాలా కాలం క్రితం భూమ్యాకాశములకు అధిపతి అయినా ఆ అల్లాహ్, అతని విజ్ఞానం, అవగాహనల నుండి ఏ వస్తువు గోప్యముగా లేదు. అన్ని రకాల వ్యతిరేకతలను విడనాడి,పూర్తి స్వచ్చతతో, వినమ్రత, విధేయతలతో బైఅత్ పరంపరలో చేరి, దేవుని ఆదేశాలు మరియు అతని అవతారుని ఎదుట ఎలాంటి గర్వమును, హద్దులు దాటుటను, పొగరును, నిర్లక్ష్యమును, స్వార్థము, స్వప్రయోజనము చూపకుండా కేవలం బోధనలనుసారం ఆచరించు నిబంధనను పాటిస్తూ మీ ఇంటి నాలుగు గోడల మధ్య ఉన్న వారందరిని ప్లేగ్ వ్యాధి వలన సంభవించు మరణం నుండి కాపాడెదనని అల్లాహ్ తాలా నాపై సువార్తవాణిని అవతరింపజేసెను. మరల అతడు నన్ను ఉద్దేశించి ఇట్లనెను. సాధారణముగా ప్రజలు కుక్కల వలే మరణించునట్టి, భయభ్రాంతులకు గురి చేయునట్టి భయంకర వినాశనమును సృష్టించు ప్లేగ్ వ్యాధి ఖాదియాన్‌లో వ్యాపించదు. సహజముగా ఈ జమాఅత్‌లో ఉన్నటువంటి అహ్మదీయులందరు వారు ఎంతమంది అయినా ఉన్నను. వ్యతిరేకులకు భిన్నముగా ప్లేగ్ వ్యాధి నుండి సురక్షితముగా ఉండెదరు. కాని తమ వాగ్దానములను పూర్తిగా నెరవేర్చని వారు, మరేదేని విషయం రహస్య మయముగా ఉన్నవారు , వారిని గూర్చి కేవలం అల్లాహ్‌కు తెలిసినందున అలాంటివారిపై కూడ ప్లేగ్ వ్యాధి తన ప్రభావంను చూపచ్చును. సానుకూలత , ప్రతికూలత దృష్ట్యా ఈ జమాఅత్‌కు దేవుని సహాయ సహకారములు గలవని, సాటి లేని విధముగా ఒక ప్రత్యేక కరుణా ద్వారా వారిని రక్షించినాడనే విషయమును చివరికి వివేకవంతులు ఆశ్చర్యముతో అంగీకరించెదరు. అంతేగాకా తన ప్రత్యేక కరుణ ద్వారా వారిని కాపాడు విధానానికి మరెక్కడ ఉదాహరణ లభించదు. ఈ విషయమును తెలుసుకున్న కొందరు మూర్ఖులకు మతి పోవును, మరి కొందరు నవ్వుకొందురు, మరి కొందరు నన్ను పిచ్చివానిగా చూసెదరు. ఎలాంటి టీకాలు వేయించుకోకున్నా కూడ తన కరుణతో వారిని కాపాడే ఇలాంటి దేవుడు నిజానికి ఉన్నాడా? అని మరి కొందరు ఆశ్చర్యపోవుదురు. వారందరికి నేనిచ్చు సమాధానమేమనగా, నిస్సందేహముగా ఇలాంటి దేవుడు ఒకడు ఉన్నాడు. ఒకవేళ అతడు అట్టి స్వభావంను కల్గి లేకున్నచో అతనిని విశ్వసించువారు జీవిస్తూనే మరణించెదరు. అతడు విచిత్ర దేవుడు. అతని పవిత్ర శక్తులన్ని కూడ విచిత్రతను కల్గి ఉన్నవి. ఒకవైపు అజ్ఞాన వ్యతిరేకులను తమ మిత్రులపై కుక్కల వలే ఎగదోయును, మరోవైపు వారికి సేవలు చేయుమని దైవ దూతలను ఆదేశించును. ఈ విధముగానే అతడు ఎప్పుడైనా ప్రపంచీకులపై ఇలా ఆగ్రహించినచో, అతని ఉక్రోషం దౌర్జన్యులపై పడినచో అతని కన్నులు అతని ప్రియమైన వారిని రక్షించుకొనును. ఒకవేళ అలా జరుగనిచో సత్యవంతుల ప్రపంచం చిన్నా భిన్నమైపోయేది. ఆపై వారిని ఎవరు గుర్తించేవారు కాదు. అతనికి అనేక శక్తులు గలవు. కాని నమ్మకానికి అనుగుణముగా అతడు తన శక్తులను ప్రజలపై ప్రదర్శించును. ఎవరికైతే నమ్మకము, అభిమానము, అతని సమ్మేళన భాగ్యం లభించునో , మనోవాంచల నుండి పూర్తిగా పరిశుద్ధులైనచో వారి కోసమే అద్భుత శక్తులు ప్రదర్శింపబడును. దేవుడు తలచుకున్నది చేయును. కాని ఎవరైతే దేవుని కొరకు తమను తాము మార్చుకుందురో వారికే తన మహత్యములను చూపించాలని సంకల్పించును. నేటి కాలములో అతని అవగాహన కల్గిన వారు, అతని మహత్యములపై నమ్మకమును పెంచుకొనువారు చాలా తక్కువ మంది గలరు. అంతేగాకా ఆ సర్వోన్నతుడైన దేవుని పట్ల విశ్వాసం లేని వారు చాలా మంది గలరు. అతని పిలుపును ప్రతి ఒక్కటి ఆలకించును. అతనికి సాధ్యముకాని పని అంటూ ఏదియు లేదు. ఇక్కడ గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, ప్లేగ్ వ్యాధి వంటి అంటువాధ్యులకు వైద్యం చేయించుకోవడం పాపము కాదు. ఎందుకనగా హదీస్‌లో ఒక కథనము ఇలా గలదు. అల్లాహ్ తాలా చికిత్స లేని ఏ జబ్బును పుట్టించలేదు. కాని అతడు ఏ నిదర్శనమును ఈ నేల మీద స్పష్టముగా మా కొరకు ప్రదర్శించాలని అనుకున్నాడో అట్టి అల్లాహ్ నిదర్శనమును మేము టీకాలు వేయించుకొని సంశయంలో పడవేయుటను పాపముగా భావించెదను. అందుకే నేను అతని నిజమైన, సత్యమైన వాగ్దానమును అగౌరవ పర్చి టీకాలు వేయించుకోవాలని నేను భావించడం లేదు. ఒకవేళ నేను అలా చేసినచో నా ఈ తప్పు క్షమించరాని దవుతుంది. పైగా అల్లాహ్ నాతో చేసిన వాగ్దానమునే నేను విశ్వాసించని వాడినవుతాను. ఒకవేళ ఇదే జరిగినచో ఈ నాలుగు గోడల మధ్యలో ఉన్నవారందరిని కాపాడుతానని అల్లాహ్ నాతో వాగ్దానం చేసినందుకు గాకుండా ఈ టీకాను వెలుగులోకి తెచ్చిన వైద్యుడికి నేను కృతజ్ఞతలు చెప్పవలసి ఉంటుంది.


## ప్రవచనములు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం

"క్రమం తప్పకుండా నమాజులు చదవండి. కొందరు ఒక్క పూట మాత్రమే నమాజ్ చేస్తారు. నమాజులకు మినహాయింపు లేదని వారు గుర్తుంచుకోగలరు. ఎందుకనగా ప్రవక్తలకు కూడ నమాజులు మినహాయించబడలేదు. ఒక హదీసులో ఇట్లు గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఒక సమూహము వచ్చి నమాజులలో మినహాయింపు కావాలని వేడుకొనిరి. బదులుగా వారిట్లనిరి. ఏ మతములో ఆచరణ లేదో అది వ్యర్థమే. కనుక ఈ విషయమును గట్టిగా గుర్తుంచుకొని అల్లాహ్ తాలా ఆదేశముల ప్రకారము నడుచుకొనుము." (మల్ఫూజాత్ సంపుటి 1 పుట 263)

**దుఆ ఆశించువారు**

**SUFI AHMAD** Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)

**జమాఅత్ సభ్యులు ఈ దుఆలను అధికముగా పఠించగలరు.**

సయ్యదినా హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇంగ్లాండ్ వార్షిక బహిరంగ సభ మొదటి రోజు అనగా దివి: ఆగష్టు 3, 2018న ప్రారంభ సమావేశంలో ప్రసంగిస్తూ ఈ క్రింది దుఆలను మరియు దురూద్ షరీఫ్‌లను అధికముగా పఠించమని జమాఅత్ సభ్యులకు సూచించడం జరిగింది.

(1) اَللّٰھُمَّ صَلِّ عَلٰی مُحَمَّدٍ وَّعَلٰی اٰلِ مُحَمَّدٍ کَمَا صَلَّیْتَ عَلٰی اٰلِ اِبْرَاھِیْمَ وَعَلٰی اٰلِ اِبْرَاھِیْمَ اِنَّکَ حَمِیْدٌ مَّجِیْدٌ اَللّٰھُمَّ بَارِکْ عَلٰی مُحَمَّدٍ وَّعَلٰی اٰلِ مُحَمَّدٍ کَمَا بَارَکْتَ عَلٰی اِبْرَاھِیْمَ وَعَلٰی اٰلِ اِبْرَاھِیْمَ اِنَّکَ حَمِیْدٌ مَّجِیْدٌ۔

**1) అల్లాహుమ్మ సల్లెఅలా ముహమ్మదిన్ వఅలా ఆలె ముహమ్మదిన్, కమా సల్లైత అలా ఇబ్రాహీమ వ అలా ఆలె ఇబ్రాహీమ ఇన్నక హమీదుమ్ మజీద్. అల్లాహుమ్మ బారిక్ అలా ముహమ్మదిన్ వ అలా ఆలె ముహమ్మదిన్ కమా బారక్‌తా అలా ఇబ్రాహీమ వ అలా ఆలె ఇబ్రాహీమ ఇన్నక హమీదుమ్ మజీద్.**

అనువాదము: ఓ అల్లాహ్! నీవు ఇబ్రాహీమ్ మరియు ఇబ్రాహీమ్ సంతానంపై ప్రత్యేక అనుగ్రహము అవతరింపజేసిన విధముగా ముహమ్మద్ మరిము ముహమ్మద్ సంతానంపై కూడ తమ ప్రత్యేక అనుగ్రహమును అవతరింపజేయుము. నిశ్చయముగా నీవు సర్వగుణ సంపన్నుడవు, వైభవోపేతుడవు. ఓ అల్లాహ్! నీవు ఇబ్రాహీమ్ మరియు ఇబ్రాహీమ్ సంతానంపై శుభములు అవతరింపజేసిన విధముగా ముహమ్మద్ మరిము ముహమ్మద్ సంతానంపై కూడ తమ శుభములను అవతరింపజేయుము. నిశ్చయముగా నీవు సర్వగుణ సంపన్నుడవు, వైభవోపేతుడవు.

(2) رَبَّنَا لَا تُزِغْ قُلُوْبَنَا بَعْدَ اِذْ ھَدَیْتَنَا وَھَبْ لَنَا مِنْ لَّدُنْکَ رَحْمَۃً اِنَّکَ اَنْتَ الْوَھَّابُ (آل عمران:9)

**2). రబ్బనా లాతుజిఘ్ ఖులూబనా బాద ఇజ్‌హదైతనా వ హబ్‌లనా మిల్లదున్‌కా రహ్మతన్ ఇన్నక అంతల్ వహ్హాబ్ ( ఆలే ఇమ్రాన్: 9)**

అనువాదము: ఓ మా ప్రభువా! నీ ఉపదేశమును మేము పొందిన తరువాత మా హృదయములు చంచలములు కాకుండు గాక! మాకు నీ అనుగ్రహమును ప్రసాదింపుము. నిశ్చయముగా నీవు ఒక్కడివే వర ప్రదాతవు.

(3) رَبَّنَا اغْفِرْ لَنَا ذُنُوْبَنَا وَاِسْرَافَنَا فِیْٓ اَمْرِنَا وَثَبِّتْ اَقْدَامَنَا وَانْصُرْنَا عَلَی الْقَوْمِ الْکٰفِرِیْنَ (آل عمران:148)

**3). రబ్బనా అఘ్‌ఫిర్‌లనా జునూబనా వ ఇస్రాఫనా ఫీ అమ్రినా వ సబ్బిత్ అఖ్‌దామనా వన్‌సుర్‌నా అలల్ ఖౌమిల్ కాఫిరీన్. (ఆలే ఇమ్రాన్:148)**

అనువాదము: ఓ మా ప్రభువు మా పాపములను మరియు మా విధి నిర్వాహాన అవకతవకలను క్షమించుము. ( యుద్ధరంగమున) మడమ తిరుగని అడుగులను ప్రసాదించుము.అవిశ్వాసులతో మేము సల్పుచున్న పోరాటమునందు మాకు సహాయమును అందించుము.

(4) رَبَّنَا ظَلَمْنَآ اَنْفُسَنَا وَاِنْ لَّمْ تَغْفِرْ لَنَا وَتَرْحَمْنَا لَنَکُوْنَنَّ مِنَ الْخٰسِرِیْنَ

**4). రబ్బనా జలమ్‌నా అన్ ఫుసనా వ ఇన్ లమ్ తఘ్‌ఫిర్‌లనా వ తర్ హమ్‌నా లనకూనన్న మినల్ ఖాసిరీన్ (ఆరాఫ్: 24).**

అనువాదము: ఓ మా ప్రభువా! మేము మా ప్రాణాలపై దౌర్జ్యము చేసుకున్నాము. ఒకవేళ నీవు మమ్ము క్షమించనిచో, మాపై కరునించనిచో మేము నష్టపోయేవార మగుదుము.

(5) رَبَّنَآ اٰتِنَا فِی الدُّنْیَا حَسَنَۃً وَّفِی الْاٰخِرَۃِ حَسَنَۃً وَّقِنَا عَذَابَ النَّارِ (البقرہ:202)

**5). రబ్బనా అతినా ఫిద్దునియా హసనతన్ వఫిల్ ఆఖిరతి హసనతన్ వఖీనా అజా బన్నార్ . (బఖ్రాహ్: 202)**

అనువాదము: ఓ నా ప్రభువా! మాకు ఈ ప్రపంచములో మంచిని ప్రసాదించుము, పరలోకములో శ్రేష్టతను అందించుము. మమ్ము నరకాగ్ని నుండి కాపాడుము.

(6) اَللّٰھُمَّ اِنَّا نَجْعَلُکَ فِیْ نُحُوْرِھِمْ وَنَعُوْذُبِکَ مِنْ شُرُوْرِھِمْ

**6). అల్లాహుమ్మ ఇన్నా నజ్‌అలుకా ఫి నుహూరిహిం వ నవూజు బిక మిన్ షురూరిహం.**

అనువాదము: ఓ మా ప్రభువా! మేము నిన్ను శతుబువుల ఎదుట డాలుగా చేసెదము, మరియు వారి దౌష్ట్య, హానికర ప్రభావాల నుండి నీ శరణమును కోరెదము.

(7) رَبِّ کُلُّ شَیْءٍ خَادِمُکَ رَبِّ فَاحْفَظْنِیْ وَانْصُرْنِیْ وَارْحَمْنِیْ (الہامی دعا حضرت مسیح موعودؑ)

**7). రబ్బి కుల్లి షైయిన్ ఖాదిముక,రబ్బి ఫ అఫిజ్‌ని,వన్‌సుర్‌ని,వర్ హమ్‌ని.**

అనువాదము: ఓ నా ప్రభువా! సమస్తం నీ సేవ కొరకై ఉన్నది. ఓ నా ప్రభువా! నన్ను రక్షించుము, నాకు సహాయం అందించుము, నన్ను అనుగ్రహింపుము.

## ఉపశాఖల వార్షిక సమావేశాల తేదీల ఆమోదము

సయ్యద్నా హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ భారత ఉపశాఖల 2018 వార్షిక సమావేశాలకు ఈ క్రింది తేదీలను తమ కరుణతో ఆమోదించినారు.

1. మజ్లిస్ అన్సారుల్లాహ్ భారత్ సమావేశము 12,13,14 అక్టోబర్ (శుక్రవారము, శనివారము, ఆదివారము) తేదీలలో జరుగను.

2. మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్య, అత్ఫాలుల్ అహ్మదియ్య భారత్ సమావేశము 12,13,14 అక్టోబర్ (శుక్రవారము, శనివారము, ఆదివారము) తేదీలలో జరుగను.

3. లజ్న ఇమాఇల్లాహ్, నాసిరాతుల్ అహ్మదియ్య భారత్ సమావేశము 12,13,14 అక్టోబర్ (శుక్రవారము, శనివారము, ఆదివారము) తేదీలలో జరుగను.

శాంతి నిలయమైన ఖాదియాన్ ఆధ్యాత్మిక వాతావరణములో జరిగే ఈ సమావేశములలో పాల్గొనుటకు ఉపశాఖలకు చెందిన స్త్రీ, పురుషులు ఇప్పటి నుండే సంకల్పించి సన్నాహాలు ప్రారంభించగలరు. ఈ సమావేశములు శిక్షణకు ఎంతో ఉపయోగపడును.


**హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము**

وَلَوْ تَقَوَّلَ عَلَیْنَا بَعْضَ الْاَقَاوِیْلِ۔ لَاَخَذْنَا مِنْہُ بِالْیَمِیْنِ۔ ثُمَّ لَقَطَعْنَا مِنْہُ الْوَتِیْنَ۔

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతినిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్య జమాఅత్ వ్యవస్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్ది మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

**"అల్లాహ్ ప్రమాణము"**

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

email: javidashu123@gmail.com
Mobile:98663 58609,75693 58609
Postal Address: Muhammad Javed Ahmad
H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital
BARKATPURA, KACHIGUDA, 500 027

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
The Weekly BADAR Qadian బదర్ వార పత్రిక
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516 ఖాదియాన్
POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 3. Thursday, 11 OCT 2018 Issue No. 41

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadrqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

# ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గుణగణాలు.

**" నబీయోంక సర్దార్ " పుస్తకము తెలుగు అనువాదంను అనుసరించి.**

## జంతువులతో సత్ప్రవర్తన:-

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్వూద్ (రజి) ఇట్లు తెల్పిరి. ఒకసారి మేము వారితో ప్రయాణములో ఉండగా ఒక గువ్వ పిట్ట రెండు చిన్న పిల్లలను మేము పట్టుకొంటిమి. తర్వాత వాటి తల్లి వచ్చి ఆందోళన చెందుచు అటు ఇటు పరుగెత్తుచుండెను. ఇంతలోనే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ సమావేశమునకు చేరుకొని ఇట్లు ఆదేశించిరి. ఈ పక్షిని దాని పిల్లల వలన కష్టపెట్టినదెవరు?. అది సంతోషపడుటకు వెంటనే దాని పిల్లలను వదిలి పెట్టుము. (అబూదావూద్) హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్వూద్ (రజి) మరల ఇట్లు తెల్పిరి. ఒకసారి మేము చీమల పుట్టను చూశాము. అందులో గడ్డిపోసి దానిని కాల్చివేసితిమి. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మీరలా ఎందుకు చేశారు?. అలా చేయుట సమంజసము కాదని హెచ్చరించిరి.

ఒకసారి ఒక గాడిద ముఖముపై గుర్తులు పెడుతుండగా, వారు ఆ గుర్తులు చూసి మీరు ఈ గుర్తులను ఎందుకు పెట్టుచున్నారని ప్రశ్నించిరి. రోమన్ ప్రజలు గొప్ప సంతతి గాడిదలను గుర్తించుటకు గుర్తులు పెడతారని వారు సమాధానమిచ్చిరి. అందుకు మీరు ఇలా చేయకూడదని, ముఖము శరీరములోని సున్నితమైన అవయవము. ఒకవేళ వాతలు పెట్టడం అనివార్యమైనచో పశువు వీపు పై గుర్తులు పెట్టవలెనని రసూలే కరీం సల్లల్లాహు అలైహి ఆదేశించిరి.

( అబూదావూద్, తిర్మిజి)

అప్పటి నుండి ముస్లిములు పశువు వీపుపై గుర్తులు పెట్టుచున్నారు. ఇప్పుడు వారిని అనుసరించుచు ఐరోపా వారు కూడ వీపు పైనే గుర్తులు పెట్టుచున్నారు.

## మత సామరస్యము:-

రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం చాలా దృఢముగా ప్రోత్సహించేవారు. తాను స్వయముగా ఇందుకు గొప్ప ఆదర్శవంతులుగా నిలిచేవారు. యమన్‌కు చెందిన ఒక క్రైస్తవ వర్గము ధార్మిక విషయముల గూర్చి వారితో చర్చించుటకు వచ్చెను. అందులో వారి పెద్ద పెద్ద మత గురువులు కూడ ఉండిరి. మస్జిద్‌లో ఉపస్థితులై సంభాషణ ప్రారంభించిరి. చర్చ సుదీర్ఘమైనప్పుడు ఆ బృంద మత గురువు మా ప్రార్థన సమయమైనది. కావున మేము బయటికి వెళ్లి ప్రార్థన చేసుకొని వచ్చెదమని అనెను. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బయటికి వెళ్లవలసిన అవసరము లేదు. మా మస్జిద్‌లో కూడ దైవ స్మరణ కొరకే నిర్మించబడినది. కావున మీరు మా మస్జిద్‌లో మీ ప్రార్థన చేసుకోగలరని అనిరి. (జర్ఖాని)

## సాహసము:-

హుజూర్ (స) సాహసమును గూర్చి తెలుపు అనేక సంఘటనలు వారి జీవిత చరిత్రలో ప్రస్తావించబడినవి. ఒక సంఘటన ఇక్కడ కూడ నేను వ్రాయుచున్నాను. రోమన్ ప్రభుత్వము మదీనాపై దాడి చేయుటకు ఒక పెద్ద సైన్యమును పంపుచున్నదను వార్తలు మదీనాలో వ్యాపించినప్పుడు ముస్లిములు ప్రత్యేక జాగ్రత్త పాటించుచూ రాత్రి జాగారణ చేసేవారు. ఒక రాత్రి అరణ్యము వైపు నుండి కలకలము ఏర్పడిన శబ్దము వచ్చెను. అనుచరులు తొందర తొందరగా తమ గృహముల నుండి బయటికి వచ్చి నలువైపుల పరుగెత్తుచుండిరి. కొందరు మస్జిద్ ఆవరణలో ప్రోగైరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బయటికి వచ్చినచో వారి ఆదేశాల మేరకు తదుపరి చర్యలు చేపట్టాలని నిరీక్షించసాగిరి. ఏదైనా ప్రమాదము ముంచుకొచ్చినచో ఎదుర్కొనుటకు సిద్ధమైరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బయటికి వచ్చుదురని వారు నిరీక్షించుచుండగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒంటరిగా అశ్వముపై స్వారి చేయుచు బయటి నుండి వచ్చునట్లు చూసిరి. కలకలము ఏర్పడిన మొదటి శబ్దములోనే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రమాదాన్ని పసిగట్టు ఒంటరిగా అశ్వముపై అడవిలోకి వెళ్లిరని తెలిసినది. అనగా అనుచరులు గుమికూడిన తరువాతయే వారితో కలసి వెళ్ళుటకు హుజూర్ (స) నిరీక్షించలేదు. ఒక్కరే అరణ్యములోకి వెళ్లి వాస్తవ పరిస్థితిని తెలుసుకొని తిరిగి వచ్చిరి. ప్రమాదమేమి లేదు. మీరందరు తమ తమ గృహములకు వెళ్లి, నిద్రించవచ్చునని వారనిరి.

(బుఖారి బాబుష్షుజాఅత్ ఫిల్ హర్బ్)

## బుద్ధిహీనుల పట్ల ప్రేమానురాగం:-

బుద్ధిహీనులతో హుజూర్ (స) విశేష ప్రేమానురాగంతో వ్యవహరించేవారు. ఒకసారి కొత్తగా ఇస్లాంను స్వీకరించిన ఒక గ్రామీణ వ్యక్తి వచ్చెను. అతడు మస్జిద్‌లోనే ఒక మూలకు వెళ్లి మూత్రము విసర్జించెను. అనుచరులు అతన్ని అడ్డుకొనుటకు ప్రయత్నించగా అతన్ని అడ్డుకొనినచో అతడు బాధపడునని వారు అనుచరులను వారించి, అతడు మూత్రము చేసిన తర్వాత ఆ ప్రదేశమును నీటితో శుభ్రపరచమని వారు ఆదేశించిరి. (బుఖారి)

## ప్రతిజ్ఞలను పాటించుట:-

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రతిజ్ఞలను ప్రత్యేకముగా పాటించేవారు. ఒకసారి ఒక ప్రభుత్వ ప్రతినిధి ఒక సందేశముతో వారి వద్దకు వచ్చెను. కొన్ని రోజులు వారి సహవాసములో గడిపి, ఇస్లాం సత్యమును తెలుసుకొనెను. ఓ రసూలుల్లాహ్! నేను మనస్ఫూర్తిగా ఇస్లాంను స్వీకరించితిని. కావున నేను నా ఇస్లాంను ప్రకటించాలని కోరుకుంటున్నానని అతడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో మనవి చేసెను. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇది సమంజసము కాదని తెల్పిరి. ఎందుకనగా నీవు మీ ప్రభుత్వము తరుపున ఒక ప్రత్యేక పదవిలో నియమితుడవై వచ్చితివి. ఇదే స్థితిలో తిరిగి వెళ్లిపొమ్ము. అక్కడికి చేరిన తర్వాత కూడ నీ హృదయములో ఇస్లాం పట్ల ఆదరణ స్థిరంగా ఉన్నచో మరల వచ్చి ఇస్లాం స్వీకరించుమని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించిరి.

(అబూదావూద్ వఫా బిల్ అహ్ద్).

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz